సూర్య
చిత్తూరు | తిరుపతి
సోమవారం | 04 మార్చి 2024 | పేజీలు 11





### కల్పవృక్ష, సర్వభూపాల వాహనాలపై

# శ్రీనివాసుడు చిద్విలాసం

**చంద్రగిరి, మేజర్‌న్యూస్**

శ్రీనివాసమంగపురంలోని శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివారి బ్రహ్మోత్సవాల్లో నాలుగో రోజైన సోమవారం ఉదయం శ్రీదేవి, భూదేవి సమేత శ్రీనివాసుడు శ్రీ రాజమన్నార్ వారి అలంకారంలో చంద్రకోలు, దండం దరించి కల్పవృక్ష వాహనంపై, రాత్రి సర్వభూపాల వాహానంపై భక్తులను కటాక్షించారు. స్వామివారు నాలుగు మాడ వీధుల్లో విహరించి భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. వాహనం ముందు భక్తజన బృందాలు చెక్కభజనలు, కోలాటాలతో, కేరళ వాయిద్యాలు, స్వామివారిని కీర్తిస్తుండగా, మంగళవాయిద్యాల నడుమ స్వామివారి వాహనసేవ కోలాహలంగా జరిగింది. భక్తులు అడుగడుగునా కర్పూరహారతులు సమర్పించి స్వామివారిని దర్శించుకున్నారు

మిగతా 4లో

### బ్రహ్మోత్సవ శోభను సంతరించుకున్న

# దక్షిణ కైలాసం





**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్.**

దక్షిణ కైలాసం మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు సర్వాంగ సుందరంగా ముస్తాబయింది. ప్రధాన ఆలయం రంగవల్లులతో కలకలాడుతోంది. గోపురాలన్నీ కొత్త రంగులతో శోభను సంతరించుకున్నాయి. వంతెనలు విద్యుత్ దీప కాంతులతో మిరిమిట్లు గొలుపుతున్నాయి. అరటి చెట్లు, మామిడి తోరణాలు, కాషాయ రంగు జెండాలతో వీధులు దర్శనమిస్తున్నాయి. ఉత్సవాలకు తరలి వచ్చే భక్తుల కోసం చలువ పందిళ్లు ఏర్పాటు చేశారు. సాంస్కృతిక కార్యక్రమాల వేదికైన దూర్జిటి కళా ప్రాంగణం ముస్తాబయింది.

మిగతా 4లో



### 50 ఏళ్లనాటి రహదారి సమస్యకు..

# శాశ్వత పరిష్కారం

**రూ.45 లక్షల నిధులతో సీసీ రోడ్డు నిర్మాణం**
**తుడా ఛైర్మెన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి**
**పండుగ వాతావరణంలో లక్ష్మీపురం సీసీ రోడ్డు ప్రారంభం**
**బైక్ ర్యాలీతో ఘనంగా స్వాగతం పలికిన గ్రామ యువత**


వివరాలు 2 లో

### పవన్ కళ్యాణ్‌తో

## వై.సి.పి ఎం.ఎల్.ఏ జంగాలపల్లి భేటి

4లో..





# నిజాయితీపై"రాజకీయ"బదిలీవేటు



**గత నెల 12న తిరుపతికి వచ్చిన ఎస్పీ మల్లికాగర్గ్**
**20 రోజులకి బదిలీపై సాగినంపిన వైనం.. నూతన ఎస్పీగా కృష్ణకాంత్ పటేల్**

**(తిరుపతి ప్రతినిధి,మేజర్ న్యూస్) :**విధినిర్వహణలో ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా, నిజాయితీగా విధులు నిర్వహించినందుకు తిరుపతి ఎస్పి పై నెల గడవకముందే రాజకీయ బదిలీ పడింది. రాష్ట్రంలో అన్ని జిల్లాలకు భిన్నంగా తిరుపతి జిల్లాలో విధులు నిర్వహించాలంటే ఎస్పీ స్థాయి అధికారులకు కత్తి మీద సాములాగ ఉంటుంది.

4లో..

### జగన్ అధికారంలోకి వస్తే

# యువతకి ఉరితాడే గతి


వివరాలు 2 లో

### దామినేడు ఇందిరమ్మ గృహాల వద్ద ప్రజలను

# ఓటు బ్యాంకు లా చూడవద్దు



**పులివర్తి నాని**

**సమస్యలను ఏకరువు పెట్టిన దామినేడు ప్రజలు.**

**తిరుచానూరు (మేజర్ న్యూస్)**

దామినేడు ఇందిరమ్మ గృహాల వద్ద కనీస మౌలిక సదుపాయాలు కల్పించకపోవడం అమానుషమని చంద్రగిరి టి.డి.పి ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని ఆగ్రహం వ్యక్తం చేశారు. తిరుచానూరు గ్రామపంచాయతీ పరిధిలోని దామినేడు ఇందిరమ్మ గృహాలు వద్ద ఆదివారం "మీ ఇంటి వద్దకు మీ పులివర్తి నాని", "బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ" అనే కార్యక్రమం నిర్వహించారు.ఉమ్మడి టి.డి.పి జనసేన నాయకులు గజమానలతో సత్కరించగా మహిళలు హారతులు పట్టి ఘన స్వాగతం పలికారు.

మిగతా 2లో

# 50 ఏళ్లనాటి రహదారి సమస్యకు.. శాశ్వత పరిష్కారం



**చంద్రగిరి (పాకాల), మేజర్ న్యూస్...** పాకాల మండలం.. ఇ- పాలగుట్టపల్లి పంచాయతీ పరిధిలో లక్ష్మీపురం గ్రామానికి ఉన్న 50 ఏళ్లనాటి రహదారి సమస్యకు ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, తుడా ఛైర్మెన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి శాశ్వత పరిష్కారం చూపారు. ఆదివారం రూ.45 లక్షల నిధులతో లక్ష్మీపురం గ్రామానికి వేసిన సీసీ రోడ్డు ప్రారంభోత్సవ వేడుకలు తుడా ఛైర్మెన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి చేతుల మీదుగా ఘనంగా నిర్వహించారు. అంతకుముందు కొమ్మిరెడ్డి గారి పల్లి, వరదప్పరాజ పేట, వెంకటరామాపురం మీదుగా ఇ - పాలగుట్ట పల్లి పంచాయతీ వరకు బైక్ ర్యాలీతో లక్ష్మీపురం గ్రామ యువత చెవిరెడ్డి మోహిత్ రెడ్డికి ఘనంగా స్వాగతం పలికారు. 900 మీటర్ల నిర్మాణం జరిగిన సీసీ రోడ్డు పై గ్రామ ప్రజలతో కలిసి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి నడిచారు. స్థానిక ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. జై చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, జై చెవిరెడ్డి మోహిత్ రెడ్డి అంటూ నినాదాలతో యువత హోరెత్తించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సమావేశంలో చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ప్రసంగించారు. ఇ - పాలగుట్ట పల్లి పంచాయతీని ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కాలువలు, సీసీ రోడ్లు నిర్మాణానికి రూ.70 లక్షల వరకు ఖర్చు చేసినట్లు తెలిపారు. మా వంతు బాధ్యతను నిర్వర్తించాం.. మీ బాధ్యతగా వైఎస్ఆర్సీపీ ప్రభుత్వాన్ని, ఎమ్మెల్యే అభ్యర్థిగా నన్ను ఆదరించి ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు. అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాల కొనసాగింపునకు సంపూర్ణ సహకారం అందించాలని తెలియజేశారు. ఇచ్చిన మాటకు కట్టుబడి ప్రజా సంక్షేమం కోసం సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నట్లు వెల్లడించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి గా జగన్మోహన్ రెడ్డి కొనసాగితేనే ప్రజలు మెరుగైన జీవితాన్ని అనుభవిస్తారని వివరించారు. సీఎం జగనన్న నాయకత్వంలో ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ప్రజలను కుటుంబ సభ్యులుగా భావించి సేవా కార్యక్రమాలకు సంకల్పించారని తెలియజేశారు. కరోనా కాలంలో ప్రజలకు అండగా నిలిచిన అంశాలను, వరదల సమయంలో భరోసా కల్పించిన సంఘటనలు, పండుగల సందర్భాలలో కానుకలు అందజేయడం, యువతకు క్రీడా పోటీలు నిర్వహించి ప్రోత్సహించడం, పెళ్లి కానుకలు అందజేయడం వంటివి ఒక్క చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి సొంతం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ లోకనాదం, జెడ్పీటీసీ నంగా పద్మజ రెడ్డి, పార్టీ కన్వీనర్ నంగా నరేష్ రెడ్డి, సింగిల్ విండో ఛైర్మన్ మునీశ్వర్ రెడ్డి, మార్కెట్ ఛైర్మన్ లింగయ్య, స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ విక్రమ్ రెడ్డి, బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ రఘుపతి, వైస్ ఎంపీపీ రహీం, నాగూర్ బి, డివిజన్ అధ్యక్షులు మోగరాల హరిప్రసాద్ రెడ్డి, కపిలేశ్వర్ రెడ్డి, భాస్కర్ నాయుడు, సర్పంచ్ శిద్దారెడ్డి,మాజీ సర్పంచులు నాగరాజ నాయుడు, చంద్ర, సీనియర్ నాయకులు రామలింగారెడ్డి, కేశవులు రెడ్డి, హేమంత్ రెడ్డి, తులసిరామ్ రెడ్డి,సురేంద్ర, మౌనిష్ రెడ్డి, శివ,శివారెడ్డి, గురవారెడ్డి, జ్యోతి రెడ్డి, భరత్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.



## పోలియో నిర్మూలనకు సమిష్టి కృషి అవసరం

### ఎంపీపీ లతా బాలాజీ



**కార్వేటినగరం,మేజర్‌న్యూస్:** పోలియో నిర్మూలనకు సమిష్టి కృషి అవసరమని ఎంపీపీ లతా బాలాజీ, స్థానిక సర్పంచ్ ధనంజయవర్మ అన్నారు. ఆదివారం పల్స్ పోలియో కార్యక్రమంలో స్థానిక పంచాయతీ కార్యాలయం ఆవరణంలో చిన్నారులకు పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నిండు జీవితానికి రెండు పోలియో చుక్కలు అవసరం అన్నారు ముఖ్యంగా చిన్నారుల తల్లిదండ్రులు బాధ్యతగా వ్యవహరించి అందరిని పల్స్ పోలియోలో భాగస్వాములు చేయాలని కోరారు. అనంతరం వైద్యులు మాట్లాడుతూ 35 కేంద్రాల్లో 5220 మంది 0,5, పిల్లలకి వేయ వలసి ఉండగా, దానిలో5109 మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు ఎంపిటిసిలు, వైద్య సిబ్బంది ఆశ, కార్యకర్తలు, అంగన్వాడీ కార్యకర్తలు సూపర్వైజర్, ఏఎన్ఎంలు ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామాల్లో ఎంపీ దృష్టికి పలు సమస్యలు



**వరదయ్యపాలెం, మేజర్‌న్యూస్:** కలత్తూరు గ్రామం ఎస్ టి కాలనీకి నీటి సౌకర్యం, మరదవాడ గ్రామం నందు నీటి సమస్య,గ్రామానికి రోడ్డు మార్గము కల్పించాలని మహిళలు మండల నాయకులు సమక్షంలో ఎంపీ గురుమూర్తి దృష్టికి తీసుకెళ్లారు.దీనిపై స్పందించిన ఎంపీ సమస్యలు పరిష్కారం చేసేందుకు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.

### ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి కుమార్తెను

## సన్మానించిన మండల నాయకులు



**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** గంగాధర్ నెల్లూరు నియోజకవర్గ వైయస్సార్ పార్టీ సమన్వయకర్తగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఎక్సైజ్ మంత్రి నారా య ణస్వామి కుమార్తె కృపాలక్ష్మి రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నియమించడంతో ఆమెను మండల వైయస్సార్ పార్టీ కన్వీనర్ శేఖర్ రాజు, ఎంపీపీ లతా బాలాజీ, స్థానిక సర్పంచ్ ధనంజయవర్మ, మాజీ కృష్ణాపురం జలాశ అధ్యక్షులు చెందు రాజు మండలంలో ఉన్న వైయస్సార్ పార్టీ నాయకులు కార్య కర్తలు అభిమానులు సర్పం చులు ఎంపీటీసీలు సన్మానించి, రాను ఎన్నికల్లో వై యస్సార్ పార్టీ గెలుపుకు తమవంతు కృషి చేస్తా మన్నారు.

## దామినేడు ఇందిరమ్మ గృహాల వద్ద ప్రజలను ఓటు బ్యాంకు లా చూడవద్దు

కార్యక్రమంలో భాగంగా పులివర్తి నాని ప్రతి ఒక్క ఇంటికి వెళ్లి టిడిపి మినీ మేనిఫెస్టోను వివరిస్తూ వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పులివర్తి నాని మాట్లాడుతూ దానినేడు ఇందిరమ్మ గృ హాల వద్ద మౌలిక సదుపాయలకు తిలోదకాలు వది లేసారని ఆగ్రహించారు. ఎప్పటికప్పుడు చెత్తను తొలగి ంచక పోవడంతో మురుగు కాలవ పొంగిపొర్లుతోందని దుయ్యబట్టారు.ఈ కారణం చేత ప్రజలు మలేరియా, డెంగ్యూ వంటి బారిన పడుతున్నారని పందులు, శునకాలు స్వైర విహారం చేస్తున్నాయని మండిపడ్డారు. అలాగే జనసేన తిరుపతి రూరల్ మండల అధ్యక్షులు వెంకట్ రాయల్ మాట్లాడుతూ టిడిపి జనసేన ఉమ్మడి అభ్యర్థిగా ఉన్న పులివర్తి నానిని గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. టిడిపి జనసేన ప్రభుత్వం వచ్చాక దామినేడు ప్రజల సమస్యలు అన్ని తీరుతాయని స్పష్టం చేశారు.టీడీపీ తిరుపతి రూరల్ మండలం అధ్యక్షులు ఈశ్వర్ రెడ్డి, తిరుచానూరు టి డిపి సీనియర్ నాయ కులు నాగూర్ రెడ్డి, రమణా రా యల్ తిరుచానూరు మాజీ సర్పంచ్ నరసింహారెడ్డి ,జనసేన తిరుపతి రూ రల్ మండల అధ్యక్షులు వెంకట్ రాయల్, చంద్రగిరి నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు మునిరత్నం రెడ్డి తిరుపతి రూరల్ మండలం తదితరులు పాల్గొన్నారు.

# జగన్ అధికారంలోకి వస్తే యువతకి ఉరితాడే గతి

### సచివాలయాన్ని తాకట్టు పెట్టిన ఘనుడు జగన్ రెడ్డి : రవి నాయుడు ఆరోపణ

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్** ...జగన్ మళ్ళీ అధికారంలోకి వస్తే యువత అందరూ తమ ఇళ్లలో ఫ్యాన్లకు ఉరివేసుకోవాల్సిందని తెలుగు యువత రా ష్ట్ర కార్యదర్శి రవి నాయుడు ఆరోపించారు. ఆది వారం ప్రెస్క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమా వేశంలో ఆయన ఉద్యోగాలు లేక యువత ఉరుతాడే శరణ్యమంటూ ఉరితాలను ప్రదర్శించారు. ఉపాధి లే క పరిశ్రమలు రాక పెట్టుబడి లేక కొందరేమో వలస కూలీలుగా మారిపోయారని, మరికొందరు మత్తుకు బానిసలై జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.మరికొందరు రాష్ట్రాన్ని వదిలి వెళ్ళిపోయి, ఆర్థిక ఇబ్బందులను తట్టుకోలేక ఆత్మ హత్యలకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. 2019లో వైసీపీకి ఓటు వేసి జీవితాలను యువత నాశనం అయ్యారని, ఇప్పటికైనా యువత మేల్కొవాలన్నారు. ఇప్పుడు మళ్లీ అవకాశం ఇవ్వండి బెంజ్ కార్ ఇస్తాను గోల్డ్ ఇస్తానంటూ జగన్ రెడ్డి సిద్ధం సభలో నటన విశ్వరూపాన్ని చూపిస్తున్నారన్నారు. సిద్ధమంటున్న జగన్ దేనికి సిద్ధం దోచుకోవడానికా దాచుకో వడానికా హత్యలు చేయడానికి ఏం చేయడానికి సిద్ధమయ్యారో చెప్పాలని డిమాండ్ చేశారు. ఒకసారి అవకాశం ఇస్తే రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారని, ఇంకొక్కసారి అవకాశం ఇస్తే మన తాడుతో మన మెడకి ఉరేసుకొని పరిస్థితి నెలకొంటుంది అన్నారు. యువ త అంతా ఆలోచించి రాష్ట్ర భవిష్యత్తు కోసం రోడ్డు మీదకు లాగే జగన్ ప్రభుత్వాన్ని తరిమి కొట్టాలని ఎ లుపునిచ్చారు.

వైసీపీ పాలనలో రాష్ట్రం 25 సంవ త్సరాల వెనక్కి వెళ్లిందని, గతంలో వచ్చిన పరిశ్ర మ లు తిరిగి రాష్ట్రానికి వచ్చే పరిస్థితి లేదన్నారు..దేశ చరిత్రలో రాష్ట్ర చరిత్రలో రాష్ట్ర సచివాలయాన్ని తాకట్టు పెట్టిన ఏకైక వ్యక్తి జగ న్మోహన్ రెడ్డి అని, నిర్మించడం చేతకాని జగన్ రెడ్డి తాకట్టు పెట్టడం మటుకు చేతోందని, రాష్ట్రంలో ఎక్కడ చూసినా ప్రభుత్వ భూములను బ్యాంకుల్లో తన కా పెడుతున్నారన్నారు. జగన్ కి మరో సారి అవ కాశం ఇస్తే మీ ఆస్తులు గోవిందా గోవిందా అంటూ ఎద్దేవా చేశారు.దేవదాయశాఖ ఆస్తులు, దేవాలయ భూములను తాకట్టు పెట్టారన్న అనుమానం ఉందిన్నారు. .సచివాలయాన్ని తాకట్టు పెడుతున్న మౌనంగా ఉంటున్నారు. ఈ సమావేశంలోతెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి ఆర్ పి శ్రీనివాసులు, పెరుమాళ్ మధుబాబు, తోట వాసుదేవ్, కరణం సందీప్, శ్రీనివాస్ యాదవ్, రఫీ, రంజిత్ నాయుడు, శ్రీరాం బావి, దిలీప్ రాయల్, గోపి, సంతోష్ రాయల్, లోకేష్ రాయల్ పాల్గొన్నారు

# రాష్ట్ర భవిష్యత్తు కోసం టిడిపిని గెలిపించండి-థామస్



బాబు షూరిటీ భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమంలో థామస్

**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:** రాష్ట్రంలో రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి ఓట్లు వేసి రాష్ట్ర భవిష్యత్తును కాపాడుకోవాలని గంగాధర నెల్లూరు నియోజకవర్గ టిడిపి అభ్యర్థి డాక్టర్ థామస్ కోరారు. మండలంలోని తిప్పినాయుడు పల్లి లో ఆదివారం బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో ఆ యన పాల్గొని మాటాడారు. రాష్ట్రంలో ప్రజలు వైసీపీ ప్రభుత్వంలో విసిగివేసారి పోయారని, రానున్న శా సనసభ ఎన్నికల్లో తెలుగుదేశం అభ్యర్థులను గెలిపి ంచి రాష్ట్రంలో తెలుగుదేశం ప్రభుత్వాన్ని ఏర్పాటు చే సేందుకు ప్రజలు సహకరించాలని ఆయన కోరారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి గంగాధర నెల్లూరు నియో జకవర్గంలో ప్రజలను మభ్యపెట్టే పనులను చేస్తున్నారే తప్ప పేద ప్రజలకు ఆయన ఎటువంటి మేలు చే యలేదని ఆయన తీవ్రంగా విమర్శించారు. చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్ర ప్రజలకు న్యాయం జరుగుతుందని ఆయన ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. అనంతరం తిప్పినాయుడు పల్లి లో మన ఇంటికి మన థామస్ కార్యక్రమాన్ని నిర్వ హి ంచి తెలుగుదేశం మేనిఫెస్టోను ప్రజలకు కరపత్రాలు ద్వారా పంపిణీ చేశారు. తిప్పినాయుడు పల్లి లో డాక్టర్ థామస్ కు గ్రామ ప్రజలు స్వాగతం పలికారు. మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కామసాని లోకనాథ్ రెడ్డి, ఎన్ఆర్ఐ కోఆర్డినేటర్ గురుసాల కిషన్ చంద్, క్లస్టర్ ఇంచార్జ్ మోహన మురళి, సుధాకర్, పాల్గొన్నారు

## తెలుగుదేశం పార్టీ తో నే రాష్ట్ర భవిష్యత్తు

**కార్వేటినగరం (మేజర్ న్యూస్):** తెలుగుదేశం పార్టీ తోనే రాష్ట్ర భవిష్యత్తు ఉంటుందని గంగాధర నెల్లూరు నియోజకవర్గ పరిశీలకులు రవి ప్రకాష్ అన్నారు. కార్వేటినగరం మండల కేంద్రంలో ఉన్న తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కార్యకర్త సమావేశం నిర్వహించారు. ఈ సమావేశమునకు మండల పార్టీ అధ్యక్షులు చెంగల్రా యాదవ్ అధ్యక్షులు జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో నియోజకవర్గ పరిశీలిస్తున్న మాట్లాడుతూ రాష్ట్ర భవిష్యత్తు తెలుగుదేశం పార్టీ తోనే రాష్ట్ర నిధాల అభివృద్ధి జరుగుతుందని, నిరుద్యోగ సమస్య తీరుతాయన్నారు. రాను ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ గంగాధర నెల్లూరు నియోజక వర్గం నియోజకవర్గ అభివృద్ధి డాక్టర్ థామస్, జనసేన తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు అత్యధిక ఓట్లు ఓటు వేసి గెలిపించాలని నాయకులకు సూచించారు. ఈ సమావేశంలో రాష్ట్ర నాయకులు,జిల్లా నాయకులు,నియోజక వర్గ,మండలాల నుంచి వివిధ కమిటీ లలో ఉన్న నాయకులు,క్లస్టర్ ఇంచార్జిలు ,యూనిట్ ఇంచార్జిలు,బూత్ కన్వీనర్లు.మరియు కార్యకర్తలు తెలుగు దేశం పార్టీ అభిమానులు పాల్గొన్నారు.



## జి జే ఎం ను గెలిపించండి

### మాజీ ఎమ్మెల్యే సీకే బాబు పిలుపు



మాట్లాడుతున్న గురజాల జగన్మోహన్,

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్.:** చిత్తూరు నియోజకవర్గ తెలుగుదేశం ఎమ్మెల్యే అభ్యర్థి గురజాల జగన్ మోహన్ ను గెలిపించాలని మాజీ ఎమ్మెల్యే సీకే బాబు పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక కట్టమంచి లోని సీకే బాబు నివాసంలో అనుచరులు, అభిమానుల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే సీకే బాబు మాట్లాడుతూ సేవా భావం, పార్టీ పట్ల అంకితభావంతో పనిచేస్తున్న చిత్తూరు తెలుగుదేశం శాసన సభ అభ్యర్థి గురజాల జగన్ మోహన్ ను గెలిపించాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. గురజాల అభ్యర్థిత్వాన్ని బలపరుస్తున్నట్లు తెలిపారు. ఆయన గెలుపు కోసం కృషి చేయనున్నట్లు చెప్పారు. రానున్న ఎన్నికల్లో అత్యంత మెజారిటీతో తెలుగుదేశం అభ్యర్థిని గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో గురజాల జగన్ మోహన్ సి కే బాబును కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే సీకే బాబు అనుచరులు అభిమానులు పాల్గొన్నారు.

## పల్స్ పోలియోతో ఎన్ఎస్ఎస్ యూనిట్ 16 సేవలు



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్...** జాతీయ పల్స్ పోలియో సందర్భంగా ఆదివారం పద్మావతి నగర్ రామాలయం వద్ద పల్స్ పోలియో డ్రాప్స్ కార్యక్రమంలో శ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాలయం ఎన్ఎస్ఎస్ యూనిట్ 16 సేవలను పూర్తి చేశారు. ఈ సందర్భంగా అక్కడికి విచ్చేసిన పిల్లలకు వారి తల్లిదండ్రులకు సౌకర్యాలు కల్పించడంతో పాటు అలాగే చుట్టుపక్కల ఇళ్లకు వెళ్లి పోలియో చుక్కలు వేయించారు. అలాగే పిల్లల తల్లిదండ్రులకు పల్స్ పోలియో చుక్కలపై అవగాహన కల్పించి వారి ద్వారా అక్కడికి రాని పిల్లలకు పల్స్ పోలియో చు క్కలు వేయించారు. ఇందుకోసం అంగన్వాడీ టీచర్స్, ఏఎన్ఎంలు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ సహాయ సహకారాలు అందించారు. పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేసిన నేపథ్యంలో విశ్వవిద్యాలయం వీసీ భారతి, రిజిస్ట్రార్ రజిని, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ విద్యావతి, ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ వై అనిత, వాలంటీర్స్ ను అభినందించారు.

## ఎంపీ గురుమూర్తిచే ఆసరా మెగా చెక్కు పంపిణీ



**వరదయ్యపాలెం,మేజర్ న్యూస్...**వరదయ్యపాలెం మండలం పరిషత్ అభివృద్ధి కార్యాలయం ఆవరణలో వెలుగు ఏపీఎం సీతారామయ్య ఆధ్వర్యంలో మెగా చెక్కు పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంకు తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఎంపీ మాట్లాడుతూ,858 స్వయం సహాయ సంఘాలకు"వైఎస్సార్ ఆసరా"4 వ విడత జమ ఎదుకోట్ల నలభై రెండు లక్షల పన్నెండు వేల తొమ్మిది వందల డెబ్బై ఏడు రూపాయలు (7,42,12,977/-)అందజేయడం జరిగిందని,ఇప్పటివరకు 8605 మందికి ఇప్పటివరకు 29.68 కోట్లు,ఆసరా పథకం ద్వారా అందించడం జరిగిందని అన్నారు.ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి మహిళల కోసం ప్రత్యేకంగా ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలను దృష్టిలో పెట్టుకుని,జగన్ మోహన్ రెడ్డికి అండగా నిలబడాలని అన్నారు.సత్యవేడు నియోజకవర్గంకు జగన్ మోహన్ రెడ్డి తన మనిషిగా నూకతోటి రాజేష్ ను పంపారని సభాముఖంగా పరిచయం చేశారు.పెద్దిరెడ్డి, మిథున్ రెడ్డి,బీరేంద్ర వర్మ ఆశీస్సులతో పాటుగా సత్యవేడు నియోజకవర్గం ప్రజలు ఆశీర్వదించాలని కోరారు.కొందరు మహిళలు ఎంపీతో మాట్లాడుతూ తమకు ఇళ్ల పట్టాలు ఇచ్చారని కానీ స్థలాలు చూపలేదని కొందరు,పక్కా ఇళ్ళు కట్టించి ఇవ్వాలని మరి కొందరు,గృహ నిర్మాణ శాఖలో పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని కోరారు.మరికొందరు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ద్వారా లబ్ది పొందామని, ఇల్లాలు ఆలోచన,ఇంటిని ముందుచూపుతో నడపగలదు అని గుర్తించి మహిళల ఖాతాల్లో నగదు జమ చేస్తున్నారని,అందువలన ఆర్థిక అండ దొరికిందని మహిళలు అన్నారు.ఈ కార్యక్రమంలో వైసీపీ మండల కన్వీనర్ నాయుడు దయాకర్ రెడ్డి, రాష్ట్ర దేవాంగ కార్పొరేషన్ డైరెక్టర్ బొప్పన తిలక్ బాబు,దామోదర్ రెడ్డి,సర్పంచ్ జ్యోతి,వైస్ ఎంపీపీ శ్యామలదేవి,మండల వైసీపీ నాయకులు,వెలుగు సిబ్బంది,డ్వాక్రా లీడర్లు,డ్వాక్రా మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## గేరిగిదొనలో జల్లికట్టు జోష్

**వెదురుకుప్పం,మేజర్ న్యూస్:** మండలంలోని గిరిగిదొన గ్రామంలో ఆదివారం జరిగిన జల్లికట్టు యువకుల్లో జోష్ ను నింపింది. జల్లికట్టుకు చుట్టుపక్క మండలాల నుండి ప్రజలు అధిక సంఖ్యలో హాజరయ్యారు. కోడెగిత్తలను అందంగా తీర్చిదిద్దారు. గిత్తల కొమ్ములకు అందమైన పట్టీలను కట్టారు. అళ్లను ఏర్పాటు చేసి ఆల్లే నుండి కోడెగిత్తలను జనం పైకి వదిలారు. కోడగిత్తలు పౌరుషాన్ని ప్రదర్శించి యువకుల పైకి దూసుకుని వెళ్లాయి. వాటిని నిలువరించే ప్రయత్నంలో యువకులు పోటీలు పడ్డారు. కొన్ని గిత్తలు యువకుల చేతికి చిక్కకుండా పరుగులు తీసాయి. మరికొన్ని యువకుల చేతికి చిక్కి బిక్కుమన్నాయి. జల్లికట్టుతో ఆ గ్రామం జనంతో నిండిపో యింది



## కాశీ యాత్రకు 25వేల రూపాయలు విరాళం



**గుడిపల్లి మేజర్ న్యూస్:**-మండలంలోని యామగానిపల్లి పంచాయతీ గ్రామస్తులు కాశీ యాత్రకు వెళుతున్న సందర్భంగా గుడిపల్లి మండల తెదేపా మండల అధ్యక్షులు టి.ఎం బాబు నాయుడు 25 వేల రూపాయలను వారి భోజన ఖర్చులకు విరాళంగా అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాశీ విశ్వనాథుని దర్శనార్థం తమ మండలం నుండి వెళుతున్న వృద్ధులకు, యాత్రికులకు వారి ఇంటి పెద్ద బిడ్డగా తోడుండాలని ఉద్దేశంతో వారి దారి ఖర్చులకు, భోజన ఖర్చులకు తన వంతుగా 25 వేల రూపాయలను అందించడం జరిగిందని, తిరిగి ఎటువంటి సహాయం కావాలన్నా తనను సంప్రదించవచ్చున్నారు, వారు కాశి యాత్రను విజయవంతంగా పూర్తిచేసుకుని కాశి విశ్వనాధుని దర్శించుకుని రావాలని ఆయన ఆకాంక్షించారు. అదేవిధంగా రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాలని తిరిగి కుప్పం ముద్దు బిడ్డ, స్థానిక ఎమ్మెల్యే నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలని ఆవిశ్వనాథుడు ఆశీర్వదించాలని ఆదేవుడికి తన వంతుగా మొ క్కుబడి చెల్లించాలని వారికి ఆయన తెలిపారు. గ్రామస్తులు మాట్లాడుతూ తాము కాశీ యాత్రకు వెళుతున్న విషయం తెలుసుకొని వెంటనే స్పందించి తమ బిడ్డగా తమ వద్దకు వచ్చి తమకు ఇంతటి సహాయాన్ని అందించిన మండల అధ్యక్షులు బాబు నాయుడుకు వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులతో పాటు తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజా సేవకురాలు... టి ఎన్ టి యు సి నర్రా నాగమణి

**తిరుపతి రెవెన్యూ మేజర్ న్యూస్ :** ప్రజా సేవకురాలుగా టి ఎన్ టి యు సి రాష్ట్ర ప్రచార కార్యదర్శి నర్రా నాగమణి అందరి అభిమానాలను పొందుతుంది. ఆదివారం స్థానిక సంజయ్ గాంధీ కాలనీ కొర్లగుంట ఆరవ వార్డులో ఇంటింటికి తిరిగి దాదాపు 200 మంది పిల్లలకు పోలియో చుక్కలు వేయించింది. అలాగే రెండు చుక్కలు ఓ జీవితానికి వెలుగునిస్తుందని పోలియో చుక్కలు వేయడం వల్ల కలిగే లాభాలను పిల్లల తల్లిదండ్రులకు వివరించింది. గత 20 సంవత్సరాల నుండి పేద ప్రజలను ఆదుకోవడంలో ముందు ఉంది.అలాగే టి ఎన్ టి యు సి సంస్థను బలోపేతంచేయడంలో సైనికురాలుగా పనిచేస్తుంది.ఈ కార్యక్రమంలో నర్రా నాగమణి తో పాటు డాక్టర్లు నర్సులుపాల్గొన్నారు.

## వైసీపీ ప్రభుత్వంలో ఎస్సీ, ఎస్టీ లేదు

### పాలిత్యా శివ శంకర్ నాయక్ డిమాండ్



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్...**వైసిపి ప్రభుత్వం అధి కా రంలోకి వచ్చినప్పటి నుండి రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ ప్రాణాలకు రక్షణ కరువైందని గిరిజన నవ సమాజ్ వ్యవస్థాపక అధ్యక్షులు పాలిత్యా శివ శంకర్ నాయక్ ఆరోపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం మల్లవరంలో ఎస్టీ సామాజిక వర్గానికి చెందిన బాణావత్ సామిని బాయిని నీళ్లు అడిగినందుకు ట్రాక్టర్ తో తొక్కించి చంపడం దారుణం అన్నారు. బాణావత్ సామిని బాయిని అనే మహిళ త్రాగునీరు అడిగింది. నీళ్లు పట్టుకునేందుకు ట్యాంకర్ దగ్గరకు వెళ్లిన ఎస్టీ మహిళను అదే ట్రాక్టర్ తో తొక్కించి చంపడం దుర్మార్గపు చర్యన్నారు. వైసీపీ ప్రభుత్వానికి ఎస్సీ ఎస్టీ లపై చిత్తశుద్ధి ఉంటే ఈ సంఘటనపై పూర్తి విచారణ చేపట్టి హంతకులను శిక్షించాలని డిమాండ్ చేశారు. గతంలో ఇదేవిధంగా ఆ ప్రాంతంలో కొంతమంది వైసీపీ నాయకులు మూడేళ్ల కిందట ఇలాంటి ఘటనకు పాల్పడ్డారన్నారు. గడిచిన నాలుగేళ్లలో ఎస్టీ, ఎస్సీ మానప్రాణాలకు రక్షణ కరువైందని ఆవేదన వ్యక్తం చేశారు. బాణావత్ సామిని బాయిని మృతికి కారకులైన వైసిపి నాయకులను వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. మళ్లీ ఇలాంటి ఘటనలు పునరావతం కాకుండా వైసీపీ ప్రభుత్వం నైతిక బాధ్యతతో నిందితులను శిక్షించాలని, లేనియెడల రాష్ట్రంలోని అన్ని ఎస్సీ, ఎస్టీ సంఘాల ప్రతినిధులతో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమిస్తామని హెచ్చరించారు.

### బొజ్జల సుధీర్ అధ్వర్యంలో

## టీడీపీలో భారీగా చేరికలు

**రేణిగుంట మేజర్ న్యూస్:**రేణిగుంట పట్టణంలో తెలుగుదేశం పార్టీ కార్యాలయన్ని ప్రారంభించిన శ్రీకాళహస్తి నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి బొజ్జల సుధీర్ రెడ్డి. ఆదివారం రేణిగుంట పట్టణం ముఖ ద్వారామైనటువంటి పాత ఆర్టీవో కార్యాలయం నుండి ఎన్టీఆర్ కూడలి మీదుగా సుమారు 200 మందితో భారీ ద్విచక్ర వాహన ర్యాలీ నిర్వహించి బొజ్జల సుధీర్ రెడ్డికి స్వాగతం పలికిన రేణిగుంట మండల నాయకులు టీడీపి కార్యకర్తలు. అనంతరం పార్టీ కార్యాలయం రిబ్బన్ కట్ చేసి ప్రారంభించి కొబ్బరికాయ కొట్టి పూజ కార్యక్రమం చేపట్టారు. అనంతరం బొజ్జల సుధీర్ రెడ్డి ఆధ్వర్యంలో టీడీపీ లో చేరిన నాయకులు.ఈ కార్యక్రమంలో నేను కూడా టిడిపి పట్నం దగ్గర మహబూబ్ బాషా, మండల అధ్యక్షుడు ముని చంద్రారెడ్డి, వడ్డి, కొరియర్ రవి, క్లస్టర్ ఇంచార్జ్ డి పుష్పనాదం మిట్ట కిరణ్, సీబీఐడి కాలనీ మాజీ పంచాయతీ వార్డు సభ్యులు శంకరయ్య పలువురు టీడీపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు





పోలియో చుక్కలు వేస్తున్న వైద్యాధికారి

## విజయవంతంగా పల్స్ పోలియో

**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:** మండలంలో ఆదివారం జరి గిన పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతం అయినట్లు పచ్చికాపలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి డాక్టర్ సురేఖ తెలిపారు. మండలంలోని అన్ని పల్స్ పోలి యో కేంద్రాల్లో ఉదయము నుండి సాయంత్రం వరకు పిల్ల లకు పోలియో చుక్కలు వేయడం జరిగింది అన్నారు. పోలి యో రహిత సమాజాన్ని నిర్మించడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. మిగిలిపోయిన పిల్లలకు మరుసటి రోజు పోలియో చుక్కలు వేయడానికి తమ సిబ్బంది సిద్ధంగా ఉన్నారన్నారు. కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు, ఆరోగ్య సిబ్బంది, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.



## ఎన్ఎస్ఎస్ ద్వారా వైద్య శిబిరం

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్...**శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం ఎన్ఎస్ఎస్ బ్యూరో, ఎన్ఎస్ఎస్ యూనిట్ 20 ఆఫీసర్ డాక్టర్ కే రుక్మిణి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో భాగంగా ఆదివారం నాలుగో రోజు బుచ్చినాయుడు పల్లిలో ఏర్పాటుచేసిన ఉచిత వైద్య శిబిరంలో డాక్టర్ జేబ్ ప్రణీత్ కుమార్ గ్రామస్తులకు వైద్య పరీక్షలు నిర్వహించి మధుమోహం, రక్తపోటు ఎముకలు నొప్పులకు, కీళ్ల నొప్పులు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను అందజేశారు. అలాగే మహిళలకు ముగ్గులు పోటీలు నిర్వహించారు. అనంతరం వైద్య సేవ అందించిన డాక్టర్ జె ప్రవీణ్ కుమారులు ఘనంగా సన్మానించారు.

# చిట్టత్తూరు కాళేపల్లిలో వైసీపీ సర్పంచ్ టిడిపి పార్టీలో చేరిక



## వైసీపీ పతనం ఆరంభమైంది .. పులివర్తి నాని

**రామచంద్రపురం,మేజర్‌న్యూస్...** రామ చంద్రాపురం మండలం, చిట్టత్తూరు కాళే పల్లి వైసీపీకి చెందిన సర్పంచ్ చిరంజీవి రెడ్డి తన అనుచరులతో కలిసి పులివర్తి నా ని ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ కండు వా కప్పుకున్నారు. ఈ సందర్భంగా చిరంజీవి రెడ్డి మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వ నిరంకుశ విధానాలు, గ్రామ సమస్యలు పట్టించుకోకపోవడంతో వైఎస్సార్ కాంగ్రె స్ పార్టీని వీడామన్నారు. ఏళ్ల తరబడి వేధిస్తున్న రాయలచెరువు సమస్య పరిష్కారించ లేదని వాపోయారు. చెరువు కలుషితమై గ్రామస్తులు రోగాలతో తీవ్ర ఇబ్బందులు పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. వై సీపీ ఎంపీపీ దగ్గర బంధువు చనిపోయిన పట్టించుకోలేదని ఆరోపించారు. చివరికి పట్టా భూముల్లో తుడా రోడ్లు వేశారని చర్యలు తీసుకోమన్నా స్పందించలేదని మండిపడ్డారు. మాట్లాడే స్వేచ్ఛ లేదు.. ప్రశ్నించే హక్కు లేదు.. నిలదీసే గొంతు లేకుండా ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి చేస్తున్నారని విమర్శించారు.పులివర్తి నాని గెలుపు తోనే సాధ్యమని సర్పంచ్ చిరంజీవి స్పష్టం చేశారు. అనంతరం పులివర్తి నాని మాట్లాడుతూతెలుగుదేశం పార్టీ విధానాలు నచ్చి పార్టీలోకి వస్తున్న సర్పంచ్ చిరంజీవి రెడ్డి కి ఆయన వర్గీయులకు స్వాగతం పలికారు. గత ఎన్నికల్లో రాయలచెరువును అభివృద్ధి చేస్తానని చెప్పాను. ఓడి పోయి చేయలేక పోయాను. రాయలచెరువు ను ప్రాజెక్టుగా తీర్చిదిద్దుతాను. ఎవరికి అన్యాయం జరగకుండా చూస్తా.. అనుపల్లిలో 150 ఎకరాలు తీసుకుని కెమికల్ ఫ్యాక్టరీ పెట్టాలని చూస్తున్నారు. వైజాగ్ లోని కెమికల్ ఫ్యాక్టరీ లో పేలుడు సంభవించి ఏ విధంగా నష్టం సంభవించిందో అలా జరగవచ్చున్నారు. అలాగే తలకోనతో పాటు రాయలచెరువును పర్యాటక కేంద్రంగా తయారు చేస్తానని అన్నారు. రామచంద్రాపురంను అభివృద్ధి పరిచే బాధ్యత తీసుకుంటానని హామీ ఇచ్చారు. అలాగే తిరుపతి నుంచి ఆర్సీ పురంకు 150 అడుగుల రోడ్డు నిర్మాణానికి కృషి చేస్తానన్నారు. అందరి సలహాలు సూచనలు తీసుకుని ముందుకు వెళుతానన్నారు.వైసీపీ పతనం మొదలైందని, వారంలో నోటిఫికేషన్ వస్తుందని ఎవరు భయపడాల్సిన అవసరం లేదన్నారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ నాయకులు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు తిరుమలరెడ్డి, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు జనార్దన్ చౌదరి, నరసింహారెడ్డి, కోర హరి ప్రసాద్ నాయుడు, కోటేశ్వర్ రెడ్డి, కేసులు రెడ్డి,జెడి జగన్, సోమురాయిల్, జవాది ప్రకాష్ యాదవ్, కానాల ప్రసాద్ రెడ్డి, కొర్లకుంట నరసింహారెడ్డి, బండి విజయ్ కుమార్ రెడ్డి, వెంకటేష్ నాయుడు, సోమశేఖర్ శెట్టి, అప్పటి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పవన్ కళ్యాణ్‌తో వై సి పి ఎం ఎల్ ఏ జంగాలపల్లి భేటీ

### తిరుపతి నుంచి పోటీకి సిద్ధం?

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్...** అధికార పార్టీకి చెందిన చిత్తూరు ఎమ్మెల్యే జంగాలపల్లి శ్రీనివాసులు ఆదివారం హైదరాబాదులో జనసేనని పవన్ కళ్యాణ్‌తో సమావేశమయ్యారు. పవన్ కళ్యాణ్ జంగాలపల్లి శ్రీనివాసులు సాధారంగా పార్టీలోకి ఆహ్వానించారు. మంచి ముహూర్తం చూసుకొని రెండు, మూడు రోజుల్లో జనసేన పార్టీలో చేరనున్నట్లు జంగాలపల్లి శ్రీనివాసులు తెలిపారు. అధికార పార్టీకి చెందిన చి త్తూరు ఎమ్మెల్యే జంగాలపల్లి శ్రీనివాసులు ఆదివారం హైదరా బాదులో జనసేనని పవన్ కళ్యా ణ్‌తో సమావేశమయ్యారు. పవ న్ కళ్యాణ్ జంగాలపల్లి శ్రీనివా సులు సాధారంగా పార్టీ లోకి ఆహ్వానించారు. మంచి ముహూ ర్తం చూసుకొని రెండు, మూడు రోజుల్లో జనసేన పార్టీలో చేరనున్నట్లు జంగాలపల్లి శ్రీనివాసులు తెలిపారు. అధికార వైసీపీకి చెందిన ముగ్గురు శాసనసభ్యులు జిల్లాలో చేజారినట్లు అయింది. సత్య వేడు శాసనసభ్యుడు ఆదిమూలం ఇప్పటికే తెలుగుదేశం పార్టీ కండువా కప్పుకున్నారు.అధికార పార్టీకి చెందిన చిత్తూరు ఎమ్మెల్యే జంగాలపల్లి శ్రీనివాసులు ఆది వారం హైదరాబాదులో జనసేనని పవన్ కళ్యాణ్‌తో సమా వేశమయ్యారు. పవన్ కళ్యాణ్ జంగాలపల్లి శ్రీనివాసులు సాధారంగా పార్టీలోకి ఆహ్వానించారు.మంచి ముహూర్తం చూసుకొని రెండు, మూడు రో జుల్లో జనసేన పార్టీలో చేరను న్నట్లు జంగాలపల్లి శ్రీనివా సులు తెలిపారు. అధికార వైసీపీ కి చెందిన ముగ్గురు శాసన సభ్యులు జిల్లాలో చేజారినట్లు అయింది. సత్య వేడు శాసన సభ్యుడు ఆదిమూలం ఇప్పటికే తెలుగుదేశం పార్టీ కండువా కప్పుకున్నారు. పూతలపట్టు శాసనసభ్యుడు ఎమ్మెస్ బాబు అధిష్టానం మీద తిరుగుబాటు బావుటా ఎగరవేశారు. వైసిపి పార్టీ దళితుల వ్యతిరేక పార్టీ అంటూ ఆరోపణలు చేశారు. జిల్లాలో రెడ్లు చెప్పినట్టుగానే నడుచుకున్నానని, అయినా వ్యతి రేకత ఏమిటని ప్రశ్నించారు. ఇప్పుడు జంగాలపల్లి శ్రీని వాసులు జనసేనలో చేరడానికి సిద్ధమయ్యారు.శ్రీనివాసులను తొలుత చిత్తూరు శాసనసభ అభ్యర్థిగా మంత్రుల బృందం ప్రకటించింది. చిత్తూరు టికెట్ తనకే ఖరారు అని అనుకున్న దశలో రెడ్డి సామాజిక వర్గానికి చెందిన విజయానంద రెడ్డికి టికెట్టు ఖరారు చేశారు. రాజ్యసభ టికెట్ ఇస్తానని జంగా లపల్లిని మభ్యపెట్టి, ఆ సీటును వేరే వారికి ఇచ్చారు. దీంతో అలక చెందిన జంగాలపల్లి శ్రీనివాసులు పార్టీ మారాలని నిర్ణయిం చుకున్నారు. అవమానాలు, అవహేళనలు ఎదు ర్కొంటు వైసిపి లో కొనసాగడం మంచిది కాదని భావించారు. చిత్తూరు తెలుగుదేశం పార్టీ ఇప్పటికే తన అభ్యర్థిని ప్రకటించింది. దీంతో జంగాలపల్లి శ్రీనివాసులు జనసేనలో చేరడా నికి నిర్ణయం తీసుకున్నారు. వెంటనే హైదరాబాద్ వెళ్లి జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌ను కలిశారు. ఆయన కూడా సాధార ంగా పార్టీలోకి ఆహ్వానించడంతో, రెండు మూడు రో జుల్లో జంగాలపల్లి శ్రీనివాసులు జనసేన కండువాను కప్పు కోనున్నారు.



## కల్పవృక్ష, సర్వభూపాల వాహనాలపై

# శ్రీనివాసుడు చిద్విలాసం

నాలుగవ నాటి రాత్రి సమస్త రాజ లాంఛనాలతో స ర్వభూపాల వాహనసేవ అద్భుతంగా జరిగింది. భక్తులు స్వామివారి వాహన సేవలో పాల్గొని స్వామి వారికి క ర్పూర నీరాజనాలు సమర్పించారు. గోవింద నామస్మ ర ణల మధ్య శ్రీనివాసుడు సర్వ భూపాల వాహనంపై ప్రజ లను కటాక్షిస్తూ తిరుమాడ వీధుల్లో ఊరేగారు. ఈ కార్య క్రమంలో టిటిడి ఆలయ ప్రత్యేక డెప్యూటీ ఈవో వర లక్ష్మి, ఏఈవో గోపినాథ్, సూపరింటెండెంట్ వెంకట స్వామి, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ కిరణ్ కుమార్ రెడ్డి, ఆలయ అర్చకులు, ఇతర అధికారులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.వైభవంగా స్నపన తిరు మంజనంశ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆలయంలోని కల్యాణ మం డపంలో స్వామి, అమ్మవార్లకు ఆదివారం స్నపన తి రుమంజనం (పవిత్రస్నానం) శాస్త్రోక్తంగా నిర్వ హించారు. ఉదయం 10.30 నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు ప్రధాన కంకణభట్టర్ శేషాచార్యులు ఆధ్వర్యంలో ఈ విశేష ఉత్సవం నిర్వహించారు. ఇందులో ముందుగా విష్వక్సేనారాధన, పుణ్యాహవచనం, నవకల శాభిషేకం, రాజోపచారం నిర్వహించారు. అనంతరం ఛత్ర ఛామర వ్యజన దర్పణాది నైవేద్యం, ముఖ ప్రక్షాళన, ధూపదీప నైవేద్యం చేపట్టారు. అర్ఘ్యపాద నివేదనలో భాగంగా పా లు, పెరుగు,తేనె, కొబ్బరినీళ్లు, పసుపు, గంధంతో స్నపనం నిర్వహించారు. ఈ సంద ర్భంగా తైత్తరీయ ఉప ని షత్తు, పురుషసూక్తం, శ్రీసూ క్తం, భూసూక్తం, నీలాసూ క్తం, పంచశాంతి మంత్ర ములు, దివ్యప్రభందములోని అభిషేక సమయంలో అ నుసంధానము చేసే పాశురాలను అర్చకులు పఠించారు. ఈ వేడుకలో ఒకో క్రతువులో ఒక మాల వంతున రో జా, తామర, రోజ్ పెటల్స్, రంగురంగుల ఆర్కిడ్ పుష్పా లు, వట్టి వేరు, తులసి వంటి ఏడు రకాల మాలలను స్వామి, అమ్మవార్లకు అలంకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రత్యేక శ్రేణి డెప్యూటీ ఈవో వరలక్ష్మి, ఏఈవో గోపినాథ్, సూపరింటెండెంట్ వెంకటస్వామి, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ కిరణ్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.

## బ్రహ్మోత్సవ శోభను సంతరించుకున్న దక్షిణ కైలాసం





శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆదివారం శ్రీకాళహస్తి ప్రెస్ క్లబ్ ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులకు సమాచారం కొరకు మీడియా పాయింటును శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం కార్య నిర్వహణ అధికారి వి నాగేశ్వరరావు, వైయస్సార్ పార్టీ మహిళా నాయకురాలు బియ్యపు పవిత్ర రెడ్డి మీడియా పాయింటును ప్రారంభించారు, సాంస్కృతి కార్యక్రమాలను దేవస్థానం అధికారులు ప్రారంభించారు, ఈ కార్యక్రమంలో దేవస్థానం అధికారులు వేద పండితులు పాల్గొన్నారు,





## నిజాయితీపై"రాజకీయ"బదిలీవేటు

అందుకు కారణం లేకపోలేదు. తిరుపతి జిల్లాలో ప్రధానంగా తిరుమల పుణ్యక్షేత్రం ఉండటం తరచూ విఐపిలు రాకపోకలతో ప్రోటోకాల్ విధులు నిర్వర్తిస్తునే,మరోవైపు తిరుమల లో జరిగే ఉత్సవాలలో బందోబస్తు చేపట్టడం, వీటితో పాటు ప్రధా నంగా జిల్లాలో శాంతిభద్రతలను అదుపులో ఉంచడం వంటి అనేక విధులు చేపట్టడంలో జిల్లా పోలీసు యంత్రాంగం నిత్యం అలెర్ట్ గా ఉండాలి.వీటన్నింటిని నిత్యం ఒకే తాటిపైకి తీసుకొని రావడంలో ఇక్కడ పనిచేసే ఎస్పీలకు నిత్యం కత్తి మీద సాములాగా విధులు నిర్వహించాల్సి ఉంటుంది. వీటికి తోడు రాజకీయ ఒత్తిళ్లు అదనంగా ఎస్పీ అధికారిపై ఉండనే ఉంటుంది. జిల్లా ఎస్పీగా ఎవరు వచ్చినా జిల్లాలో రాజకీయంగా కీలకంగా ఉన్న నాయకుల కనుసన్నల్లో మెలగాల్సిందే. లేకపోతే వారి పైన రాజకీయ బదిలీ వేటు పడుతుంది. ప్రస్తుతం తిరుపతి ఎస్పీ పైన ఇలాంటి రాజకీయ కోణంలోనే బదిలీ జరగడం ప్రస్తుతం జిల్లాలో చర్చ నియాంశంగా మారింది. ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు గత నెలలో రాష్ట్రవ్యాప్తంగా ఐపీఎస్ బదిలీలు జరిగాయి. అందులో భాగంగా తిరుపతి ఎస్పీగా పనిచేస్తున్న పరమేశ్వర్ రెడ్డిని బదిలీ చేస్తూ, ఆయన స్థానంలో 2013 ఐపీఎస్ బ్యాచ్ కు చెందిన మల్లికా గర్గ్ ను గత నెల 12వ తేదీన తిరుపతి ఎస్పీగా నియమించింది. సాధారణంగా ఎవరైనా ఎస్పీలు కొత్తగా బాధ్యతలు తీసుకున్న తర్వాత స్థానికంగా ఉన్న రాజకీయ నాయకులు, ప్రజా ప్రతినిధులను మర్యాదపూర్వకంగా కలవడం జరుగుతుంది. అయితే ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు బదిలీపై వచ్చిన తిరుపతి ఎస్పీ ఏ రాజకీయ నాయకులను కానీ ప్రజాప్రతినిధులను గాని కలవకపోవడం, వచ్చే రాగానే జిల్లాలో పోలీస్ శాఖ ను ప్రక్షాళన చేసే దిశగా అడుగులు వేసింది. . ఈ నేపథ్యంలో చిన్నగొట్టిగల్లు,పాకాల పోలీస్ స్టేషన్ లలో ఇద్దరు పోలీస్ కానిస్టేబుల్ ఎస్పి సస్పెండ్ చేశారు. దీంతో జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న పోలీసు సిబ్బంది ఒక్కసారిగా అలర్ట్ అయ్యారు ఎన్నికలు సమీపిస్తున్న వేళ విధుల్లో నిజాయితీగా క్రమశిక్షణగా లేకపోతే ఉద్యోగాలు కోల్పోవాల్సి వస్తుందని భావించారు. పోలీస్ స్టేషన్లను డిస్నేన్ గా గాడిలో పెట్టే క్రమంలో ఎస్పి పై ఒక్కసారిగా రాజకీయ వర్గిల్లు పెరిగాయి ఎన్నికలవేళ చూసి చూడనట్లు వ్యవహరించాలని నమ్మకు అనుకూలంగా ఉండాలని జిల్లాలోని ఓ ప్రజా ప్రతినిధి ఎస్పి పై ఒత్తిడి తీసుకు వచ్చినట్లు తెలిసింది. విధి నిర్వహణలో ఎలాంటి ఒత్తిళ్లకు లొంగని ఎస్పీ తన విధులను ముక్కుసూటిగా, నిజాయితీగా చేసుకుంటూ ముందుకు పోయారు. ఈ నేపథ్యంలో తమ మాటకు విలువ ఇవ్వని ఎస్పీ అధికారి మాకు వద్దు అంటూ ఇలా అయితే రానున్న ఎన్నికలలో తాము ఇబ్బందులు పడాల్సి వస్తుందని భావించిన అధికార పార్టీ నాయకులు, ఓ ప్రజా ప్రతినిధి ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి రాజకీయ బదిలీకి పట్టుపట్టారు. అందులో భాగంగానే తిరుపతి ఎస్పీగా బాధ్యతలు చేపట్టిన 20 రోజులకే ఆమెను బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. అదే సమయంలో తిరుపతి నూతన ఎస్పీగా కృష్ణ కంది పటేల్ ను నియమిస్తూ ప్రభు త్వం ఆదేశాలు జారీ చేసింది. ఈనేపథ్యంలో ఆయన రెండు రోజు ల్లో ఎస్పీగా బాధితులు చేపట్టనున్నారు.- కొద్ది రోజుల్లోనే నిజాయితీ అధికారిగా గుర్తింపు.. ఎస్పీ మల్లికా గర్గ్ వచ్చిన 20 రోజుల్లోనే నిజాయితీగల మంచి అధికారినిగా జిల్లా వ్యాప్తంగా గుర్తింపును సొంతం చేసుకున్నారు. ఆమె గత నెల 12వ తేదీన ఎస్పీగా బాధ్యతలు చేపట్టారు. వచ్చీ రాగానే తిరుమలలో చిన్న స్థాయి బ్రహ్మోత్సవాలుగా పిలిచే రథసప్తమి వేడుకలలో భద్రతను పర్యవేక్షించారు. ఆరోజు తిరుమలలో ఒకే రోజు శ్రీవారు ఏడు వాహనాలపై ఊరేగుతూ అశేష భక్తులకు దర్శనమిచ్చారు.. అదేవిధంగా ఈ నెలలో శ్రీకాళహస్తిలో జరిగే శివరాత్రి వేడుకలలో కూడా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కట్టుదిట్టమైన భద్రత చర్యలు చేపట్టేందుకు ఆలయ అధికారులతో కలిసి ప్రణాళికలు రూపొందించారు. ముఖ్యంగా స్కూల్లు, కాలేజీల వద్ద విద్యార్థినులు, మహిళా ఉద్యోగినులకు అధిక ప్రార్థన చేస్తూ పద్ధతిని పెంచారు ఇలా తక్కువ సమయంలోనే అందరి చేత ప్రశంసలు అందుకుంటున్న మహిళ ఎస్పీని కేవలం రాజకీయ కోణంలో బదిలీ చేయడంపై సర్వత్ర విమర్శలు వినిపిస్తున్నాయి.

# మధ్యంతర భృతిని ప్రకటించాలి

## - ఎన్ టి ఏ రాష్ట్ర అధ్యక్షులు మూకల అప్పారావు



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయ వర్గాలకు వేతన సవరణ ఆలస్యం అవుతున్నదని వెంటనే ఇఆర్‌ను ప్రకటించాలని ఎన్‌టిఏ రాష్ట్ర అధ్యక్షులు మూకల అప్పారావు డిమాండ్ చేశారు. ఆదివారం ఢిల్లీ పబ్లిక్ స్కూల్ లో మూకల అప్పారావు ఆధ్వర్యంలో రాష్ట్ర కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం కరువు భత్యం బకాయిలు చెల్లింపుల్లో మోసపూరిత విధానంతో వ్యవహరిస్తున్నదని వేలకోట్లు బకాయిలు పెండింగ్ ఉన్న వాటిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించక తప్పదని హెచ్చరించారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నడిపి నేను వెంకట్రావు మాట్లాడుతూ జీవో నెంబర్ 117 ను రద్దుచేసి ప్రాథమిక పాఠశాలలను పరిరక్షించాలని డిమాండ్ చేశారు. తెలుగు మీడియం పాఠశాలలను పునరుద్ధరించాలని కోరారు. ఉద్యోగుల సమస్యల పట్ల జేఏసీ సంఘాల వీధలు చిత్త శుద్ధితో కృషి చేయకపోవడం దారుణంఅని పేర్కొన్నారు. ఉపాధ్యాయ సమస్యల పట్ల ఎన్ టి ఏ జిల్లా నాయకత్వాలు కృషి ఉపాధ్యాయలను చేరువ కావాలని సూచించారు. రాష్ట్ర గౌరవ అధ్యక్షులు ఎం.రెడ్డి రమేష్ బాబు మాట్లాడుతూ సిపిఎస్ రద్దు విషయంలో ఇచ్చిన మాట ముఖ్యమంత్రికి తగదని, ప్రక్క రాష్ట్రాలలో పాత పెన్షన్ పునరుద్ధరణ కోసం చర్యలు వేగవంతం అవుతున్నామని, రాష్ట్రంలో కొత్తగా ఏర్పడబోయే ప్రభుత్వం సిపిఎస్ ను రద్దు చేస్తుందని ఆశిస్తున్నట్లు చెప్పారు. రాష్ట్ర కోశాధికారి హైమారావు మాట్లాడుతూ ఎన్టిఏ నిర్మాణం పట్ల సంఘం జిల్లా నాయకులు శ్రద్ధ చూపాలని కోరారు. ప్రభుత్వ ఉపాధ్యాయులకు భోధన విషయంగా స్వేచ్ఛను ఇవ్వాలని, ఆప్స్ పేరుతో ఆఫ్స్ ద్వారా సమాచారాన్ని అప్లోడ్ చేయాలని, విద్యాశాఖ అధికారులు వేధింపులు తీవ్రమయ్యాయని, ఈ బాధలు నుంచి ఉపాధ్యాయులకు తప్పించాలని డిమాండ్ చేశారు. జయప్రకాష్ మాట్లాడుతూ ఉన్నత పాఠశాలల పని సమయాలను మార్చాలని, శాశ్విత కౌన్సిలింగ్ విధానాన్ని రూపొందించాలని డిమాండ్ చేశారు. ఎన్నికల విధులలో మహిళా ఉపాధ్యాయలను అదే నియోజక వర్గంలో ఎన్నికల విధులు కేటాయించాలన్నారు. సమావేశానికి ముందుగా ఢిల్లీ పబ్లిక్ స్కూల్ కరస్పాండెంట్ డాక్టర్ తమ్మినేని వెంకటేశ్వర్లు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సమావేశంలో రాష్ట్ర నాయకులు పి.రామమూర్తి, పోతంశెట్టి రమేష్, రామాంజనేయులు, చింతా నాగరాజు, టి.గంగాధర్, టి. సురేష్ కుమార్, చిత్తూరు, తిరుపతి, అన్నమయ్య జిల్లాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు హేమ కుమార్, హరికృష్ణ, బి.వి.రమణ, ప్రసాద్ నాయుడు, రామయ్య, బావాజ, అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు సుధాకర్ పాల్గొన్నారు.

## సింహ వాహనంపై శ్రీ కామాక్షి సమేత సోమస్కందమూర్తి



**తిరుపతిరెవెన్యూ మేజర్‌న్యూస్:** తిరుపతిలోని శ్రీ కపిలేశ్వరస్వామివారి బ్రహ్మోత్సవాల్లో మూడవ రోజైన ఆదివారం రాత్రి శ్రీ కపిలేశ్వరస్వామివారు కామాక్షి అమ్మవారి సమేతంగా సోమస్కందమూర్తిగా సింహ వాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. వాహనసేవ ఆలయం నుండి మొదలై కపిలతీర్థం రోడ్, అన్నారావు సర్కిల్, వినాయక నగర్ క్వార్టర్స్, హరేరామ హరేకృష్ణ గుడి, ఎన్ జిఓ కాలనీ, అలిపిరి బైపాస్ రోడ్ మీదుగా తిరిగి ఆలయానికి చేరుకుంది. భక్తులు అడుగ దుగునా కర్పూర హారతులు సమర్పించారు. భక్తజన బృందాల చెక్కభజనలు, వాయిద్యాలు ఆకట్టుకున్నాయి. మృగరాజు సింహం. దేవతల్లో అత్యంత ఉత్కృష్టుడు పరమేశ్వరుడు. భక్తుల హృదయం గుహ వంటిది. ఆ గుహలో సింహం వంటి ఈశ్వరుని ఆరాధిస్తూ ఉంచుకుంటే జీవుడు ఏ భయాన్ని పొందదు. మృగరాజు వంటి శివపరమాత్మ కొలువై అభయమిచ్చి జీవ నాన్ని పాలిస్తుంటే, అరిషడ్వర్గాలనే క్షుద్రమృగాల భయం ఉండదు. ఈ కార్యక్రమంలో ఆలయ డెప్యూటీ ఈఓ శ్రీ దేవేంద్ర బాబు, ఏఈఓ సుబ్బరాజు, సూపరింటెండెంట్ భూపతి, టెంపుల్ ఇన్స్ పెక్టర్లు రవికుమార్, బాలకృష్ణ, విశేషంగా భక్తులు పాల్గొన్నారు.

# వైకాపాలో 50 కుటుంబాలు చేరిక

**- వైకాపా ప్రవేశపెట్టిన సంక్షేమ ఆకర్షితులై చేరికలు - పలమనేరు శాసనసభ్యులు యన్.వెంకటే గౌడ**

**వి.కోట, మేజర్‌న్యూస్:** వి.కోటమండల బోయచిన్నాగనాపల్లి గ్రామం నుండి టిడిపి నుండి వైకాపా పార్టీలోకి భారీ చేరికలు బోయచిన్ని నాయనపల్లిలో పంచాయితీలో జరిగిన ఆత్మీయ సమ్మేళనంలో జరిగిన కార్యక్రమంలో పలమనేరు శాసనసభ్యులు యన్. వెంకటే గౌడ ఆధ్వర్యంలో సుమారుగా 50 కుటుంబాలు పార్టీలో చేరినవారిలో ఆధిమూర్తి,వసంత్ కుమార్, మునిరాజు, శోభన్ బాబు మునిరత్నం, జానకి రాం, వెంకటేష్ మొదలైన పంచాయతీ వారు ఉన్నారు. టిడిపి నుండి వైకాపా తీర్థం పుచ్చుకున్నారని తెలియజేశారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన నవరత్నాలలో భాగంగా సంక్షేమ పథకాలు ప్రతి కుటుంబానికి నేరుగా అందుతున్నాయని పథకాలకు ఆకర్షితులై నియోజకవర్గంలో చాలా మండలాల్లో చేరికలు మొదలయ్యాయని తెలిపారు ఈ కార్యక్రమంలో బి.సి పల్లి సర్పంచ్,యం.పి.పి కె.యువరాజు, రాష్ట్ర కార్యదర్శి పి.యన్.నాగరాజు, మండల కన్వీనర్ బాలగురునాథ్,సింగల్ విండో అధ్యక్షుడు గోపిరెడ్డి, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## భక్తకన్నప్పకు పట్టు వస్త్రాలు

**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్ :** శ్రీకాళహస్తీశ్వర స్వామి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా నేడు భక్తకన్నప్ప ధ్వజారోహణం సందర్భంగా ఎస్ ఎస్ సి 1987, 88 బ్యాచ్ భక్తకన్నప్ప ఎడ్యుకేషనల్ సొసైటీతరపున భక్త కన్నప్పస్వామివారికి గత 15 సంవత్సరాలుగా పట్టు వస్త్రాలు సమర్పిస్తున్నారు. ఈ సంవత్సరం కూడా పట్టు వస్త్రాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో అడ్వకేట్ అంజూర్ గిరిబాబు రాజేశ్వరరావు, ప్రదీప్, జిఎంఆర్ సుబ్రమణ్యం రాజా ,శేఖర్ ,జలజ, శివ ,శేషు తదితరులు పాల్గొన్నారు, ఫోటో రైట్ అప్ భక్తకన్నప్పకు పట్టు వస్త్రాలు సమర్పిస్తున్న విద్యావంతులు



## తిరుమలలో పల్స్‌పోలియోని ప్రారంభించిన టీటీడీ ఈవో



**తిరుమల మేజర్‌న్యూస్:** ఆదివారం దేశవ్యాప్తంగా నిర్వహించిన పల్స్‌పోలియో కార్యక్రమంలో భాగంగా తిరుమల శ్రీవారి ఆలయం వద్ద ఈవో ఎవి.ధర్మారెడ్డి చిన్నారులకు పోలియో చుక్కలు వేసి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ, తిరుమలలో 25 ప్రాంతాల్లో పల్స్‌పోలియో కేంద్రాలను ఏర్పాటు చేశారన్నారు. ఉదయం 6 నుండి సాయంత్రం 6 గంటల వరకు జరిగే పల్స్‌పోలియో కార్యక్రమంలో భక్తులు, స్థానికులు 0 నుండి 5 సంవత్సరాల్లోపు చిన్నారులకు విధిగా పల్స్‌పోలియో చుక్కలు వేయించుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సివిల్ సర్జన్లు డాక్టర్ బి.కుసుమ కుమారి, డాక్టర్ ఎస్.కుసుమ కుమారి, ఇతర వైద్య, పారా మెడికల్ సిబ్బంది పాల్గొన్నారు.

## జీజేఎంకు బెంగళూరు బిల్డర్స్ మద్దతు

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** చిత్తూరు నుండి బెంగళూరుకు వెళ్లి పారిశ్రామిక వేత్తగా ఎదిగి చిత్తూరు తెలుగుదేశం అభ్యర్థిగా పోటీ చేస్తున్న గురజాల జగన్ మోహన్‌కు జిల్లా నుండి బెంగళూరుకు వెళ్లి స్థిరపడిన బిల్డర్స్ మద్దతు తెలిపారు. ఆదివారం చిత్తూరు బెంగళూరు ఆర్ ఎల్ఆర్ కళ్యాణ మండపం వరకు కార్లతో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆర్ ఎల్ ఆర్ కళ్యాణ మండపంలో నిర్వహించిన సమావేశంలో చిత్తూరు నియోజకవర్గం పారిశ్రామికంగా అభివృద్ధి చెందాలంటే తెలుగుదేశం అభ్యర్థి గురజాల జగన్మోహన్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని బెంగళూరు బిల్డర్స్ అసోసియేషన్ నాయకులు కోరారు. రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి గణ విజయం సాధించేందుకు చిత్తూరు జిల్లా నుండి బెంగళూరుకు వెళ్లి స్థిరపడిన ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. తెలుగుదేశం అభ్యర్థికి మద్దతు పలికిన సీకే బాబును ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సినీ నటుడు సప్తగిరి ప్రసాద్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ రాజసింహులు, జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్, తెలుగుదేశం నాయకులు చంద్ర ప్రకాష్, టీడీపీ తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి వరుణ్ కుమార్‌లతో పాటు బెంగళూరు బిల్డర్స్ పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



**జిజేఎంకు సంఘీభావం తెలుపుతున్న మాజీ ఎమ్మెల్యే సీకే బాబు ఇతర టీడీపీ నాయకులు**

### శ్రీశ్రీశ్రీ నాగాల్లమ్మ ఆలయ ఆవరణలో

# శ్రీ గణపతి, శ్రీ సుబ్రహ్మణ్య స్వామివార్ల విగ్రహ ప్రతిష్ఠ

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** ప్రతిష్టాత్మకమైన శ్రీశ్రీశ్రీ నాగాల్లమ్మ అమ్మవారి ఆలయ పునః యంత్ర ప్రతిష్ఠ సమేత శ్రీ గణపతి, శ్రీ సుబ్రమణ్య స్వామి వార్ల విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవానికి తుడా ఛైర్మెన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డికి నిర్వాహకులు ఆహ్వానించారు. ఆదివారం ఆలయ నిర్వాహకులు విజ్ఞప్తి మేరకు నాగాలమ్మ ఆలయానికి చేరుకున్న మోహిత్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవ కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ నెల 11వ తేదీ నుంచి 13వ తేదీ వరకు విగ్రహ ప్రతిష్ఠ వేడుకలు అత్యంత వేడుకగా నిర్వహించనున్నట్టు నిర్వాహకులు తెలిపారు. ఈ వేడుకల్లో భక్తులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని శ్రీ నాగాల్లమ్మ కృపకు పాత్రులు కావాలని మోహిత్ రెడ్డి కోరారు. ఆలయ ఆవరణలో ఆధ్యాత్మిక వాతావరణం ఉట్టి పడేలా నిర్మాణాలు చేపట్టడం పట్ల మోహిత్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఆలయ పునః ప్రతిష్టకు సహకారం అందజేసిన దాతలకు కృతజ్ఞతలు తెలియజేశారు. విగ్రహప్రతిష్ఠకు ముఖ్య అతిధులుగా ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, తుడా ఛైర్మెన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి హాజరు కానున్నారని ఆలయ నిర్వాహకులు తెలిపారు.



**విగ్రహ ప్రతిష్ఠ వేడుకల్లో కార్యక్రమ వివరాలు :** 11వ తేదీ ఉదయం 10.25 గంటలకు గణపతి, సుబ్రమణ్య స్వామి సహిత శ్రీ నాగాలమ్మ ఆలయ కుంబాభిషేక మహోత్సవం ఉంటుందని నిర్వహకులు తెలియజేశారు. వేకువ జామున వేద స్వస్తితో యాగశాల ప్రదక్షిణం, భూత బలిహరణం, యాగాశాల ప్రవేశం, గణపతి పూజ, పుణ్యాహవాచకమ్, పంచగవ్య మండపారాయణం, అఖండ దీపారాధన, మృత్సంగ గ్రహణం, అంకురార్పణ, అగ్ని ప్రతిష్టాపన, వాస్తు పూజ, వాస్తు హెూమం, చతుర్వేద స్వస్తి, నీరాజన మంత్ర పుష్ప కార్యక్రమాలు ఉంటాయి. 12వ తేదీ గణపతి పూజ, హెూమములు నిర్వహించనున్నారు. సాయంత్రం మండపారాధన, యాగాశాలార్చన, శాలాంగదేవతా హెూమములు, శాంతి హెూమములు ఉంటాయన్నారు. 13వ తేదీ గణపతి పూజ, పంచగవ్య మార్జనాలు, కళాన్యసములు, యంత్రవిగ్రహ ఖర ప్రతిష్ఠ సమిత, కుంభజల సంప్రోక్షణ, మూలమంత్ర హెూమములు, మహా పూర్ణాహుతి, అగ్నిప్రదక్షిణలు ఉంటాయన్నారు. సాయంత్రం అన్నదాన కార్యక్రమాలు నిర్వహించనున్నట్టు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ హేమేంద్ర కుమార్ రెడ్డి, జెడ్పీటీసీ యుగంధర్ రెడ్డి, మూలస్థానమ్మ ఆలయ మాజీ ఛైర్మెన్ శివశంకర రెడ్డి, మార్కెట్ యార్డ్ వైస్ ఛైర్మెన్ గోవర్ధన్ గుప్త, రాయలపురం సర్పంచ్ వెంకటయ్య, ఇతర నాయకులు ప్రసాద్, మదనమోహన్ రెడ్డి, నగరి చంద్ర తదితరులు పాల్గొన్నారు.

## మెగా ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన



**తిరుచానూరు, మేజర్‌న్యూస్:** తిరుచానూరు పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ కె రామచంద్ర రెడ్డి ఆధ్వర్యంలో శ్రీ బాలాజీ మెడికల్ కాలేజ్ హాస్పిటల్ అండ్ రీసెర్చ్ సెంటర్ సహకారంతో ఆదివారం నిర్వహించిన మెగా ఉచిత మెడికల్ క్యాంపుకు ప్రజలు పోటెత్తారు.. తిరుచానూరు గ్రామ పరిధిలో దాదాపుగా 650 మంది స్థానికులు మెగా ఉచిత మెడికల్ క్యాంపును వినియోగించుకున్నారు. పది రకాల శాఖలకు సంబంధించిన డాక్టర్లు ఈ మెడికల్ క్యాంపులో పాల్గొన్నారు.ఈ సందర్భంగా తిరుచానూరు సర్పంచ్ కే.రామచంద్రారెడ్డి మాట్లాడుతూ శ్రీ బాలాజీ మెడికల్ కాలేజ్ హాస్పిటల్ అండ్ రీసెర్చ్ సెంటర్ సహకారంతో మెగా ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహించినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు .తిరుచానూరు ప్రజలందరూ ఈ మెడికల్ క్యాంపును ఉపయోగించుకోవాలని పిలుపునిచ్చారు. అలాగే ఎముకల డాక్టర్ మహేష్ మాట్లాడుతూ శ్రీ బాలాజీ మెడికల్ కాలేజ్ హాస్పిటల్ అండ్ రీసెర్చ్ సెంటర్లో అన్ని జబ్బులకు ఆరోగ్యశ్రీ కార్డును వర్తింప చేస్తామని అన్నారు. ఈ మెడికల్ క్యాంపుకు సహకారం అందించిన సర్పంచ్ కే రామచంద్రారెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఉచిత మెగా మెడికల్ క్యాంపులో పాల్గొన్న ప్రజలు తిరుచానూరు సర్పంచ్ రామచంద్రారెడ్డి సేవలకు హర్షించారు. ఈ మెడికల్ క్యాంపులో మెడికల్ డైరెక్టర్ డా. కొమ్మా ప్రణీత్ రెడ్డి, డా. మహేష్ కుమార్ ఎముకల వైద్య నిపుణులు, కంటి వైద్య నిపుణులు డా. తనూజ, చిన్న పిల్లలు వైద్య నిపుణులు డా. మను,చర్మ వైద్య నిపుణులు డా. రమాదేవి, ఆరోగ్యశ్రీ డా. నరసింహ, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ చంద్ర శేఖర్, మార్కెటింగ్ మేనేజర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తిరుమలలో తప్పిన పెను ప్రమాదం



**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమలలో పెను ప్రమాదం తప్పింది. శ్రీవారి ప్రత్యేక ప్రవేశ దర్శనాలకు భక్తులు వెళ్లే మార్గంలోని సివిల్ ఇంజనీరింగ్ స్టోరేజ్ గదిలో అగ్ని ప్రమాదం సంభవించింది. ఒక్కసారిగా భారీ మంటలు గదిలో నుంచి ఎగసిపడ్డాయి. దట్టమైన పొగతో కూడిన మంటలు ఎగసిపడటంతో భక్తులు భయాందోళనకు గురయ్యారు. టీటీడీ విజిలెన్స్ సిబ్బంది వెంటనే అగ్నిమాపక సిబ్బందికి సమాచారాన్ని చేరవేశారు. సమా చారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది ఘటన స్థలానికి చేరుకు మంటలను ఆర్పివేశారు.

## బాధితులకు బాసటగా సీఎం రిలీఫ్ ఫండ్

### – రూ.70 వేలు చెక్కు అందజేసిన తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి



**తిరుపతిరూరల్, మేజర్‌న్యూస్:** నిరుపేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ నిధులు ఉపయుక్తంగా నిలుస్తున్నాయని తుడా ఛైర్మెన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం తుమ్మలగుంట నివాసం వద్ద చంద్రగిరి మండలం తొండవాడకు చెందిన బాధితురాలు సుజాతమ్మకు వచ్చిన రూ.70 వేలు చెక్కును ఆమె కుమార్తె మౌనికకు మోహిత్ రెడ్డి అందజేశారు. చెక్కు అందుకున్న ఆమె హర్షం వ్యక్తం చేశారు. చంద్రగిరి నియోజకవర్గం నుంచి సీఎం రిలీఫ్ ఫండ్ కు ధరకాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికీ నిధులు అందజేశామని గర్వంగా చెపుతామన్నారు మోహిత్ రెడ్డి. సకాలంలో దరకాస్తులు చేయించి నిధులు మంజూరు విషయమై నిరంతరంగా వాకబు చేస్తూ త్వరితగతిన మంజూరుకు కృషి చేస్తున్నట్లు వెల్లడించారు. ఆపదలో ఉన్న బాధితులకు అండగా నిలుస్తున్నట్లు వివరించారు.

## చంద్రగిరిలో యువత ఆత్మీయ సమ్మేళనం



**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** చంద్రగిరి తెలుగుదేశం పార్టీ యువత ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పులివర్తి నాని హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ పాలనలో రాష్ట్రం భ్రష్టు పట్టిందని అన్నారు. నాయకులు వాడుతున్న భాష కూడా అభ్యంతరకరమైనదన్నారు. చంద్రగిరిని గంజాయికి హబ్‌గా మార్చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. గంజాయి రహిత నియోజకవర్గం నా బాధ్యత అని పులివర్తి నాని అన్నారు. ఉన్నత చదువులు చదివిన యువత ఉద్యోగాలు లేక పొట్టకూటి కోసం వలస బాట పడుతున్నారని అన్నారు. యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తారని హామీ ఇచ్చారు.

# పోలీయో రహిత సమాజ స్థాపనకు కృషి చేద్దాం





**సోమల, మేజర్‌న్యూస్:** పోలీయో రహీత సమాజ స్థాపనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జెట్పీటీసీ కుసుమా మోహన్,ఎంపీపీ ఈశ్వరయ్య, ఏఎంసీ చైర్మన్ అరుణా నాగేశ్వరరావు, సర్పంచ్ మసూద్ అన్నారు. ఆదివారం కంసూరు తదితర ప్రాంతాల్లో చిన్న పిల్లలకు పోలీయో చుక్కలను వేశారు.తల్లిదండ్రులు తమ పిల్లలకు క్రమం తప్పకుండా ఐదు సంవత్సరాల వరకు పోలీయో చుక్కలను చేయించాలని కోరారు. దీని వల్ల అంగవైకల్య సమస్యలు రాకుండా ఉంటాయని తెలిపారు. సోమల బస్టాండు ప్రాంతంలో వైస్ ఎంపీపీ ప్రభాకర,పెద్ద ఉప్పరపల్లెలో వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ గంగాధరం, పొదలగుంటపల్లె పార్టీ మండల ఉపాధ్యక్షుడు నాగభూషణం రెడ్డి పోలీయో చుక్కలు వేశారు.మండలంలో పెద్ద ఉప్పరపల్లె, సోమల, కందూరు పిహెచ్సీల పరిధీలో డాక్టర్లు బాలాజీ, సోనియా, జయసింహా, ప్రదీప్ కుమార్ రెడ్డి, విజయలక్ష్మీ,నీలిమ ఆధ్వర్యంలో ఆశా కార్యకర్తలు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. సర్పంచులు,ఎంపీటీసీలు పాల్గొన్నారు.

## నిండు జీవితానికి రెండు చుక్కలు

**రొంపిచెర్ల:** పిల్లల నిండు జీవితానికి రెండు పల్స్ పోలియో చుక్కలు తప్పనిసరిగా వేయించాలని ఎంపీపీ చిచ్చిలి పురుషోత్తం రెడ్డి, సర్పంచ్ ఇబ్రహీం ఖాన్ లు తెలిపారు. జాతీయ పల్స్ పోలియో కార్యక్రమాన్ని రొంపిచెర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలో నిర్వహించారు. రొంపిచెర్ల గ్రామపంచాయతీ కార్యాలయంలో ఎంపీపీ చిచ్చిలి పురుషోత్తం రెడ్డి చేతుల మీదుగా పిల్లలకు పల్స్ పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో 21 పోలియో కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పుట్టిన బిడ్డ నుండి 5 సంవత్సరాల లోపు 2800 మంది పిల్లలు మండలంలో వున్నట్లు గుర్తించామని అన్నారు. పిల్లలకు అందుబాటులో వుండేటట్లు పోలియో కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మొదటి రోజు 2748 మంది పిల్లలకు పోలియో చుక్కలు వేసి 98శాతం పూర్తి చేయడం జరిగిందన్నారు. మిగిలిన పిల్లలకు కూడా 3 రోజుల్లో ఇళ్ల వద్దకే వెళ్ళి ఆరోగ్య కార్యకర్తలు పోలియో చుక్కలు వేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ రెడ్డెప్ప ఆచ్చారి, ప్రాథమిక ఆరోగ్య వైద్యాధికారులు దినేష్ కుమార్, వినయ్, మండల ఆరోగ్య విద్యాధికారి ఎమ్.రాజేశ్వరి, సీహెచ్ఓ కాంతమ్మ, సూపర్వైజర్ పంకజ, ఆరోగ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నిండు జీవితానికి రెండు పోలియో చుక్కలు

**పెనుమూరు:** నిండు జీవితానికి రెండో పల్స్ పోలియో చుక్కల నిండు ఆరోగ్యమని పెనుమూరు ఎంపీడీవో వెంకటేశ్వరరావు అన్నారు. ఆదివారం జాతీయ పల్స్ పోలియో దినోత్సవం సందర్భంగా పెనుమూరులో ఏర్పాటుచేసిన పల్స్ పోలియో చుక్కల కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ,0. నుండి 5 సంవత్సరాల వయసు కలిగిన ప్రతి పిల్లలకు పల్స్ పోలియో చుక్కలు వేయించాలని కోరారు. ఈ సందర్భంగా మండల వైద్యాధికారులు మాట్లాడుతూ ప్రతి గ్రామంలో పోలియో రహిత గ్రామంగా తీసుకురావాలని, అలాగే వైద్యాధి అధికారుల సూచన మేరకు ప్రతి ఒక్కరు పిల్లలకు పోలియో చుక్కలు వేయించాలన్నారు. అనంతరం పలువురు ప్రజాప్రతినిధులు పిల్లలకు పోలియో చుక్కలు వేయించారు. ఈ కార్యక్రమంలో వైకాపా మండల కన్వీనర్ విజయ్ కుమార్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యుడు దూది మోహన్, ఏఎంసీ చైర్మన్ కమలాకర్ రెడ్డి, వైకాపా నాయకుడు యత్తిశ్వర్ నాయుడు, గ్రామ వాలంటరీలు, ఏఎన్ఎంలు, అంగన్వాడి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## చౌడేపల్లిలో పల్స్ పోలియో

**చౌడేపల్లి:** మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జడ్పిటిసి నడింపల్లి దామోదర్ రాజు, అధ్యక్షతన ఎంపీపీ గాజుల రామ్మూర్తి, ఆసుపత్రి అభివృద్ధి కమిటి చైర్మన్ కళ్యాణ్ భరత్, సర్పంచ్ భరత్ వరుణ్, ఎంపీటీసీ శ్రీరాములు డాక్టర్ పూజిత, సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్బంగా జడ్పిటిసి నడింపల్లి దామోదర్ రాజు మాట్లాడుతూ ఐదు సంవత్సరాల లోపల వయస్సు గల పిల్లలకు వారి తల్లిదండ్రులు ఖచ్చితంగా పోలియో చుక్కలు వేయించాలని, అలా వేయిస్తే తమ పిల్లలను పోలియో మహామ్మారినుండి కాపాడుకోవచ్చునని ఆయన అన్నారు. ఈ పోలియో చుక్కలు ప్రభుత్వం ఉచితంగా సరఫరా చేస్తుందని,ఈ కార్యక్రమం లో పిల్లలకు పోలియో చుక్కలను జడ్పిటిసి దామోదర్ రాజు వేశారు. అలాగే మండలంలోని శెట్టిపేట గ్రామపంచాయతీ శెట్టిపేటలో సర్పంచ్ ఓబుల్ రెడ్డి ఆద్వర్యంలో ఎంఎల్‌హెచ పి.నీరజ, ఆశ వర్కర్ యశోధ, అంగన్‌వాడీ వర్కర్ అరుణ పాల్గొన్నారు. ఈ సందర్బంగా సర్పంచ్ ఓబుల్ రెడ్డి మాట్లాడుతూ ఐదు సంవత్సరాల లోపల వయస్సు గల పిల్లలకు వారి తల్లిదండ్రులు ఖచ్చితంగా పోలియో చుక్కలు వేయించాలని,అలా వేయిస్తే తమ పిల్లలను పోలియో మహామ్మారినుండి కాపాడుకోవచ్చునని ఆయన అన్నారు. ఈ పోలియో చుక్కలు ప్రభుత్వం ఉచితంగా సరఫరా చేస్తుందని, ఈ కార్యక్రమం లో 26 మంది పిల్లలకు పోలియో చుక్కలను సర్పంచ్ వేశారు.



పెనుమూరులో పల్స్ పోలియో చుక్కలను పిల్లలకు వేస్తున్న ఎంపీడీవో వెంకటేశ్వరరావు



పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రారంబించిన జడ్పిటిసి

## విజయానంద రెడ్డిని గెలిపించడమే మా లక్ష్యం

### - బలిజ సంఘం నాయకులు

**చిత్తూరుఅర్బన్, మేజర్ న్యూస్:** వైకాపా అభ్యర్థిగా చిత్తూరు నుండి పోటీ చేస్తున్న ఎంసీ విజయనంద రెడ్డికే బలిజల మద్దతు ఉంటుందని బలిజ సంఘం నేతలు స్పష్టం చేశారు. ఆది వారం స్థానిక కొంగారెడ్డిపల్లి నుండి గంగినేని చెరువు వరకు ద్విచక్ర వాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా బలిజ సంఘం నేతలు నందగోపాల్, మధుసూదన్ రాయల్, రవి నాయుడు, అపోజి, శివ కుమార్‌లు మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో వైకాపా అభ్యర్థి విజయా నంద రెడ్డి గెలుపు కోసం బలిజ కులస్తులందరూ సమిష్టిగా పనిచేయ నున్నట్లు తెలిపారు. జగన్మోహన్ రెడ్డి సంక్షేమ పథకాల అమలు, చిత్తూరు అభివృద్ధి కోసం విద్యానంద రెడ్డిని గెలిపించాలని పిలుపుని చ్చారు. గంగినేని చెరువువద్ద బలిజల ఆరాధ్య దైవం శ్రీకృష్ణదేవరా యలు విగ్రహ ఏర్పాటుకు విజయానంద రెడ్డి కృషి అభినందనీయమని తెలిపారు.



## ఘనంగా జడ్పిటిసి దామోదర్ రాజు జన్మదిన వేడుకలు

**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** స్థానిక జడ్పిటిసి నడింపల్లి దామోదర్ రాజు జన్మదిన వేడుకలను మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్బంగా భారీ కేక్ కట్ చేసి,పేదలకు అన్నదానం చేశారు. ఈ సందర్బంగా జడ్పిటిసి దామోదర్ రాజు మాట్లాడుతూ తన జన్మదిన సందర్బంగా ఇంత వేడుకలు చేశారు. ఈ వేడుకలు చిర స్మరణీయంగా గుర్తుండిపోతాయని, కావున మంగళ వారం తన నివాసం వద్ద విందు భోజనాలు ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు.కావున తన అభిమానులు, వై.యస్సార్ కాంగ్రెస్ పార్టి కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు పాల్గొనాలని ఆయన అన్నారు.



## క్రీడలతో మానసిక ఉల్లాసం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** నేడు ఆధునిక సమాజంలో పెరుగుతున్న పోటీ తత్వానికి అనుగుణంగా విద్యతో పాటు యువత క్రీడాల రంగంలో రాణిస్తూ అత్యున్న స్థాయికి ఎదగాలని విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఆచార్య రాధా గోవింద్ త్రిపాఠి ఆకర్షించారు. శ్రీవెంకటేశ్వర విశ్వవిద్యాలయం విద్యార్థులు వార్షిక క్రీడ పోటీలను ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఆచార్య రాధా గోవింద్ త్రిపాఠి టాస్ వేసి క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా రిజిస్టర్ మాట్లాడుతూ విద్యార్థులు వేద విద్యుతో పాటు ఆధునిక విద్యలలోనూ, ఆధునిక క్రీడలలోనూ రాణించాలన్నారు. క్రీడలు శారీరక దృఢత్వాన్ని, మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయని తద్వారా శారీరిక దృఢత్వం కలుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అకాడమిక్ డీన్, ఆచార్య గోలి సుబ్రహ్మణ్య శర్మ, సంయోజకులు డాక్టర్ కె హెచ్ రాజేష్ కుమార్, స్టూడెంట్స్ అఫైర్ డీన్ ఉమేష్ భట్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## ఆత్మ రక్షణ కోసం కోసమే మార్షల్ ఆర్ట్స్



**వరదయ్యపాలెం, మేజర్‌న్యూస్:** టెకవండో ట్రైనింగ్ క్యాంపు 2024ను చిత్తూరు జిల్లా టెకవండో అసోసియేషన్ ఆధ్వర్యంలో, వరదయ్యపాలెంలోని విజ్ఞాన జ్యోతిస్కూల్ నందు ఆదివారం నిర్వహించారు. ఈ టెకవండో ట్రైనింగ్ క్యాంపులో వరదయ్యపాలేంకు చెందిన 100 మంది క్రీడాకారులు పాల్గొన్నారు.టేకవండో ట్రైనింగ్ క్యాంపు ను చిత్తూరు జిల్లా టెకవండో అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు మద్దిపట్ల చంద్రశేఖర్ ఆదేశాలమేరకు అధ్య క్షులు టి.ధనంజయులు టెక్నికల్ ఆఫీసియల్స్ వాసు దేవాచారి, బి.శ్రీనివాసులు సంయుక్త కార్యదర్శి సి.శంకర్ యాదవ్ పర్యవేక్షణలో విజ్ఞాన జ్యోతి స్కూల్ సీఈఓ కే.రామ మోహన్ యాజమాన్యం సహకారంతో టెకవండో కోచ్ ఎ.కోదండం తనవద్ద శిక్షణ పొందుతున్న క్రీడాకారులకు ఉన్నతమైన క్రీడను ఉత్తమమైన శిక్షణను ఇవ్వాలనే లక్ష్యంతో నిర్వహించారు. విచ్చేసిన ప్రముఖులు మాట్లాడుతూ క్రీడలద్వారా విద్య ఉపాధి అవకాశాలను మెండుగా పొంద వచ్చున్నారు. నేటి సమాజంలో ఆత్మరక్షణ విద్య అమ్మాయిలకు ఎంతగానో ఉపయోగ పడుతుందన్నారు.ఈ కార్యక్రమంలో చిత్తూరు డిస్ట్రిక్ట్ టెకవండో అసోసియేషన్ అధ్యక్షులు టి.ధనం జయులు, టెక్నికల్ ఆఫీసియల్స్ కే.వాసుదేవాచారి, బి.శ్రీనివాసులు, సంయుక్త కార్యదర్శి సి.శంకర్ యాదవ్ విజ్ఞాన జ్యోతి స్కూల్ సీఈఓ కే.రామ మోహన్,టెకవండో కోచ్ కోదండం పాల్గొన్నారు.

## వైష్ణవీమాత ఆలయంలో పంచ దీపారాధన

**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** మండలం లోని పుదిపట్ల గ్రామపంచాయతీ నందు వెలసిన వైష్ణవి మాత దేవస్థానందు మాఘమాస అష్టమి సందర్భముగా పంచ దీపారాధన చేశారు.అందులో భాగంగా మొదటిది లవణ దీపము,రెండవది పత్ర దీపము,మూడవది జల దీపము.నాల్గవది కుష్మాండ దీపము,ఐదవది నారికేల దీపము ఏర్పాటుచేశారు.ఈ సందర్భంగా మహిళలు దీపారాధనతో, భక్తి శ్రద్దలతో దేవస్తానంను 108 ప్రదక్షిణలు చేశారు.ఈ కార్యక్రమంలో ప్రధాన అర్చకులు శ్రావణి,వినోద్ కుమార్, భక్తులు ఆసుపత్రి అభివృద్ధి కమిటి చైర్మన్ కళ్యాణ్ భరత్, ప్రవీణ్, కైలాష్, ఘన, శ్యామ్, సురేష్ వివిధ ప్రాంతాల నుండి భక్తులు అశేశంగా పాల్గొన్నారు.

## రౌడీ షీటర్లకు కౌన్సెలింగ్



**సోమల, మేజర్‌న్యూస్:** సార్వత్రిక ఎన్నికల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావివ్వకుండా జాగ్రత్త వహించాలని మండలంలోని రౌడీషీటర్లకు ఎస్ఐ వెంకట నరసింహులు కౌన్సెలింగ్ ఇచ్చారు. ఆదివారం పోలీస్ స్టేషన్ లో రౌడీ షీటర్లను పిలిపించి గతంలో నేరాలకు పాల్పడి కేసులు నమోదు చేసుకుని రౌడీషీటర్లగా పేరు పొందిన మీరు ఎన్నికల దృష్ట్యా జాగ్రత్త వహించుకుంటే తీవ్ర పరిణామాలు ఎదుర్కొంటారని, మీ ద్వారా ఎలాంటి అవాంచి మీరు సంఘటన కలిగించిన కఠినంగా కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు, సమాజంలో కూడా ప్రజల చేత స్నేహభావంతో మెలగాలనిఆదేశించారు,అనంతరం రౌడీషీటర్లుగా పేరు పొందిన వారిని బైండోవర్ చేసుకొని సొంత పూచికత్తుపై విడుదల చేశారు.

## వైసీపీ వీడి టీడీపీలో చేరిన విద్యసాగర్ బృందం

**రేణిగుంట, మేజర్‌న్యూస్:** పట్టణంలో వైసీపీ వీడి టీడీపీలోకి చేరిన పలువురు నేతలు. ఆదివారం పట్టణంలోని టీడీపీ కార్యాలయం ప్రారంభోత్సవానికి విచ్చేసిన సందర్భంగా వైకాపాని వీడి టిడిపిలో చేరిన విద్యాసాగర్ బృందం. వీరితోపాటు రమేష్ పలువురు ముస్లిం మైనారిటీ నాయకులు, వారి మిత్ర బృందం సభ్యులు టిడిపిలో చేరారు.



## 30శాతం ఐఆర్ ప్రకటించాలి



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్లకు 30శాతం ఐ.అర్. (తాత్కాలిక భృతి) వెంటనే ప్రకటించాలని ఎస్ టి యు నాయకులు డిమాండ్ చేశారు. ఆదివారం ఎస్టియు భవన్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఈనెల 6 తేదీ జరగనున్న రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో ఐ ఆర్ పై నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు. జూలై నుండి 12వ వేతన సవరణ అమలు చేయాల్సి ఉందన్నారు. పి ఆర్ సి కమిటీ చైర్మన్ ను నియమించి పది నెలలు కావస్తున్న నేటికీ బాధ్యతలు తీసుకోకపోవడం ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమని విమర్శించారు. అదేవిధంగా తెలంగాణ విధంగా డీఎస్సీ నోటిఫికేషన్ రద్దుచేసి మెగా డీఎస్సీ నోటిఫికేషన్ వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేశారు. సుమారు 25 వేల టీచర్ పోస్టులు ఖాళీగా ఉన్న నేపథ్యంలో 6 వేల పోస్టులతో నిరుద్యోగులను మోసం చేశారన్నారు. పెండింగ్ లోని ఆర్థిక బకాయిలు వెంటనే చెల్లించాలన్నారు. సమావేశంలో ఎస్టియు రాష్ట్ర నాయకులు గాజుల నాగేశ్వరరావు, కే ధనంజయనాయుడు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కే రమేష్‌బాబు, ఏ జగన్నాథం ఆర్థిక కార్యదర్శి కటారి మోహన్ రాష్ట్ర కౌన్సిలర్లు రామాంజనేయులు, మిఠాయి వేణుగోపాల్ సీనియర్ నాయకులు డంకా హమీద్‌బాషా, మధుసూదన రాజు, వాసు, మురళీకృష్ణ, సురేష్ బాబు, జిల్లా మహిళా కన్వీనర్ రేణుకాదేవి పాల్గొన్నారు.

**ఎస్టీయు కన్వీనర్లు నియామకం:** జిల్లాలోని వివిధ డివిజన్లకు ఎస్టీయూ కన్వీనర్లును నూతనంగా నియమించారు. తిరుపతి డివిజన్ కన్వీనర్ గా సి.వాసు, శ్రీకాళహస్తి డివిజన్ కు వి.సుధాకర్ యాదవ్, పుత్తూరు డివిజన్ కు ఎస్.సురేష్ గూడూరు డివిజన్ కు సి. హెచ్. రత్నయ్య, చంద్రగిరి డివిజన్‌కు యం.వెంకటరమణ లను నియమించినట్లు జిల్లా అధ్యక్ష , ప్రధాన కార్యదర్శులు రమేష్ బాబు, జగన్నాథంలు తెలిపారు. వీరు రెండేళ్ల పాటు పదవిలో కొనసాగుతారని, ఆయా డివిజన్ల లో ఉపాధ్యాయ విద్యా రంగ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తారని తెలిపారు.




## గొంతు కోసి చంపేస్తాం అంటున్నారు.. టీడీపీ నేతల పోలీసుకు ఫిర్యాదు

**కుప్పం, మేజర్‌న్యూస్:** ఫేస్‌బుక్‌లో ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డిపై పోస్టులు పెట్టినందుకు కుప్పంకు చెందిన వైసీపీ కార్యకర్త తనను ఫోన్‌లో దుర్భాషలు ఆడటంతో పాటు గొంతు కోసి చంపేస్తాం అంటు భయపెట్టారని, వైసీపీ నేతల నుండి తనకు ప్రాణహాని ఉంది అంటూ గుడిపల్లి మండలం, శెట్టిపల్లి పంచాయతీ సర్పంచ్ రితా భర్త యల్లప్ప ఆదివారం కుప్పం పోలీసులకు ఫిర్యాదు చేశారు. వైసీపీ కార్యకర్త బెదిరింపు కాల్ రికార్డును డీఎస్పీకి వివరిస్తూ తనకు రక్షణ కల్పించాలంటూ ఆయన పోలీసులకు ఫిర్యాదు చేశారు. వైసిపి నేతల నుండి తనకు ప్రాణహాని ఉందని, తనను ఇంటికొచ్చి కొట్టడంతో పాటు గొంతు కోసి చంపేస్తామంటూ భయభ్రాంతులకు గురి చేస్తు టన్నారంటూ ఎల్లప్ప పోలీసుల ఎదుట వాపోయారు. ఎల్లప్పకు వైసీపీ కార్యకర్త బెదిరింపు కాల్ రావడంతో ప్రస్తుతం కుప్పంలో చర్చనీయాంశగా మారింది. ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ ఆధ్వర్యంలో పోలీసులకు ఫిర్యాదు చేశారు. హంద్రీనీవా కాలవ గురించి సోషల్ మీడియాలో ప్రశ్నించినందుకు యల్లప్పను ఫోన్ చేసి అసభ్య పదజాలంతో దూషించడంపై ఫిర్యాదు చేశామన్నారు. సోషల్ మీడియాలో ప్రశ్నించిన వారిని చంపేస్తామని బెదిరించడం దారుణమని కంచర్ల అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కంచర్ల శ్రీకాంత్ డాక్టర్ సురేష్, రాజ్ కుమార్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆరోగ్యవంతమైన జీవితానికి రెండు పోలియో చుక్కలు

**-ఎమ్మెల్సీ భరత్, డాక్టర్ సుధీర్**



**కుప్పం, మేజర్‌న్యూస్:** కుప్పం పట్టణంలో ఆదివారం పల్స్ పోలియో కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ భరత్ హాజరయ్యారు. పిల్లలకు పల్స్ పోలియో చుక్కలు వేశారు. అనంతరం భరత్ మాట్లాడుతూ ఐదు సంవత్సరాలలోపు పిల్లలకు, తల్లిదండ్రులు తప్పని సరిగా పోలియో చుక్కలు వేయించాలని, నిండు నూరేళ్ల జీవితానికి రెండు చుక్కల మందు వేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ డాక్టర్ సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

## చుక్కల మందుకు చక్కని ఆదరణ

**శాంతిపురం, మేజర్‌న్యూస్:** నిండు జీవితానికి రెండు చుక్కలు నినాదంతో ఐదేళ్ల లోపుచిన్న పిల్లల్లకు వేస్తున్న పల్స్ పోలీయో కార్యక్రమానికి శాంతిపురం మండలంలో మంచి స్పందన లభిస్తోంది. పోలియో రహిత దేశంగా భారత దేశం ఇప్పటికే గుర్తింపు పొందింది.ఈ నేపథ్యంలో ప్రభుత్వం ఈ నెల 3 వ తేదీన మండల పరిధిలోని రాళ్ళబూదుగూరు, శాంతి పురం, క్లస్టర్ పరిధిలో ఆదివారం ఉదయం నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఈ కార్యక్రమం నిర్వహించినట్లు మండల వైద్యాధికారి డాక్టర్ వంశీకృష్ణ తెలిపారు. 3458 మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేయాల్సి ఉండగా 3375 మంది చిన్నారులకు పల్స్ పోలియో చుక్కలు వేశారు దీంతో శాంతిపురం క్లస్టర్ పరిధిలో 97.6% పోలియో నమోదయింది. 29 బూత్ లలో ఈ పల్స్ పోలియో చుక్కలు వేసినట్లు డాక్టర్ వంశీకృష్ణ తెలిపారు. కాగా ఈ కార్యక్రమాన్ని జడ్పీటీసీ ఎస్ శ్రీనివాసులు ఎంపీపీ కె వసుంధర కోదండరెడ్డి,లు ఆదివారం సంయుక్తంగా ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ చిన్నారులు పోలియో వైకల్యం వల్ల జన్మించ కుండా ఉండేందుకు ఈ చుక్కల మందు తల్లిదండ్రులు పిల్లలకు వేయించాలని సూచించారు.ఈ సందర్భంగా వారు సొన్నేగానిపల్లి సచివాలయంలో చిన్న పిల్లలకు పల్స్‌పోలియో చుక్కలు వేశారు.ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు డాక్టర్ ప్రసాద్, సిహెచ్ ఓ లతీఫ్ ఖాన్, సూపర్ వైజర్ లు కోదండ పాణి, శశికళ, స్టాఫ్ నర్సులు దేవికళ్యాణి,ఫార్మాసిస్ట్ మంజుల,ఏ ఎన్ఎంలు సరస్వతి, అరుణ, హసీనా, వళ్ళెమ్మ, మునిరత్నమ్మ, జ్యోతి, పుష్ప ఆశా, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.



## బైండోవర్ నిందితులకు పోలీసుల హెచ్చరిక

పెనుమూరు, మేజర్‌న్యూస్: సాధారణంగా ఎన్నికల సమయంలో శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసులు అధిక ప్రాధాన్యం ఇస్తారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిపై ప్రత్యేక దృష్టి పెట్టడం జరిగిందని ఎస్ఐ లోకేష్ తెలిపారు. ఆదివారం పెనుమూరు పోలీస్ స్టేషన్లో రౌడీ షీటర్లను, బెల్టు దుకాణాలు నిర్వహించే వారితోపాటు శాంతి భద్రతలకు విఘాతం కలుగుతుందని భావించినా, గొడవలు సృష్టించే వారిపై అనుమానాలు వచ్చినా..? అలాంటి వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకొని సమయంలో నేర చరితులు, అనుమానితులు బాండ్‌లో రాసిచ్చిన హామీని అతిక్రమిస్తే దానిని బౌండ్ డౌన్ చట్టారీత్యా చర్యలు తీసుకుంటామని. దీనిపై భారతీయ శిక్షాస్మృతి 107, 108, 109, 110 సెక్షన్ల కింద కేసు నమోదు చేస్తారు. ఇలా ఎన్నికల సమయంలో ఎలాంటి ఆవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ఇలాంటి వారిని ముందస్తుగా అదుపులోకి తీసుకుని పోలీస్ హెచ్చరికలు ఇవ్వడం జరిగిందని తెలిపారు.



బైండోవర్ ముద్దాయిలను హెచ్చరిస్తున్న ఎస్ఐ లోకేష్

# ఐదు సంవత్సరాల్లోపు పిల్లకు రెండు పోలియో చుక్కలు వేయించండి

## నగర పాలక సంస్థ మేయర్ ఆముదా



**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** పిల్లలు ఆరోగ్యంగా ఉండాలన్న ముఖ్య ఉద్దేశంతో 0 నుండి 5 సంవత్సరాలలోపు పిల్లందరికి పోలియో చుక్కలు వేస్తారని చిత్తూరు నగర పాలక సంస్థ మేయర్ ఆముదా పేర్కొన్నారు. ఆదివారం టెలిఫోన్ కాలనీ అర్బన్ హెల్త్ క్లినిక్ నందు డిప్యూటీ మేయర్ రాజేష్ కుమార్ రెడ్డి, 31వ డివిజన్ కార్పొరేటర్ సయ్యద్,జిల్లా పల్స్ పోలియో నోడల్ ఆఫీసర్ డాక్టర్ దేవదాసు, డియం అండ్ హెచ్ ఓ.డాక్టర్ ఓ.ప్రభావతి దేవి లతో కలసి 0 నుండి 5 సంవత్సరాల లోపు పిల్లలకు పల్స్ పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ అప్పుడే పుట్టిన బిడ్డ నుండి 5 సంవత్సరాల లోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు వేస్తారని, ంండు పోలియో చుక్కలు వల్ల పిల్లలకు బంగారు జీవితం అందించిన వారమవుతామని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి విద్యకు వైద్యానికి అధిక ప్రాధాన్యతిస్తూన్నారని, ఇటీవల జగనన్న సురక్షా క్యాంపులు నిర్వహించి ప్రతి వార్డు సచివాలయ పరిధిలో హెల్త్ క్యాంపు నిర్వహించి అందరికీ అన్ని రకాల వైద్య పరీక్షలు చేయించడంతోపాటు అవసంమైన వారికి మందులు ఇవ్వడం జరిగిందని తెలిపారు. పాఠశాలల్లో జగనన్న కంటి వెలుగు ద్వారా పిల్లలందరికీ కంటి పరీక్షలు చేయించి అవసరమైన వారికి కంటి అద్దాలు ఇవ్వడం జరిగింది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో డియం అండ్‌హెచ్ ఓ మాట్లాడుతూ జిల్లాలో 0 నుండి 5 సంవత్సరాల లోపు 2,09,971 మంది పిల్లలు ఉన్నారని, అందరికీ పోలియో చుక్కలు వంద శాతం వేస్తారన్నారు. జిల్లాకు 2,79,400 పోలియో డోషులు రావడం జరిగిందని, 32 మండలాల్లోని 612 గ్రామ పంచాయతీలు, 503 గ్రామ సచివాలయాలో ను,109 వార్డు సచివాలయాల పరిధిలో 1415 పోలియో కేంద్రాలు ఏర్పాటు చేశారన్నారు. 5660 మంది వైద్య సిబ్బందిని ఏర్పాటు చేశారని, అందులో ప్రతి పోలియో కేంద్రం నందు నలుగురు సిబ్బంది ఉంటారని, వీరు సుమారు 250 మందికి పిల్లలకు పోలియో చుక్కలు వేయడం జరుగుతుందని తెలిపారు. జన సంచారం ఎక్కవగా ఉండే ప్రాంతంలోను, ఆర్టీసీ బస్టాండ్ లోను,రైల్వే స్టేషన్స్‌లో, మురికి వాడలో, ఇటుక బట్టీల వద్ద పనిచేసే చోట్ల పోలియో కేంద్రాలు ఏర్పాటు చేశారన్నారు. అనివారి కారణాల వల్ల మొదటి రోజు పోలియో చుక్కలు వేసుకొని పిల్లలకు సోమవారం, మంగళవారం, రెండు రోజులు 4,83,028 గృహాలకు సంబంధించి ఇంటింటికి వైద్య సిబ్బంది వెళ్లి పిల్లలకు పోలియో చుక్కలు వేయడం కోసం142 రూట్లు, 64 మొబైల్ వాహనాలు ఏర్పాటు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో 31వ డివిజన్ కార్పొరేటర్ సైయాద్, డిఐ ఓ.డాక్టర్ రవి రాజు, డిప్యూటీ డియంఅండ్‌హెచ్ ఓ.వెంకటప్రసాద్, మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ లోకేష్, డాక్టర్ శిరీష, వైద్య, వార్డు సచివాలయ సిబ్బంది వాలంటర్లు తదితరులు పాల్గొన్నారు.

# యువత పాలిట జగన్ ఉరితాడు

**- సచివాలయాన్ని తాకట్టు పెట్టిన ఘనుడు జగన్ రెడ్డి**
**- తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవి నాయుడు**



**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** జగన్ మళ్ళీ అధికారంలోకి వస్తే ఇంట్లోని ఫ్యాన్లకు యువత ఉరివేసుకోవాల్సిందేనని టి తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవి నాయుడు అన్నారు. తిరుపతిలో ఆయాన మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో ఉద్యోగాలు లేక ఉపాధి లేక పరిశ్రమల రాక పెట్టుబడి లేక కొందరేమో వలస కూలీలుగా యువత మారిపోయారని కొంతమంది డ్రగ్స్ కు గంజాయికి బానిసలుగా మారిపోయారని మరి కొంతమంది యువకులు రాష్ట్రం వదిలి వెళ్లిపోయారని ఇవన్నీ చూడలేక మరి కొంతమంది యువకులు ఆత్మహత్యలు చేసుకున్నారని గత 2019లో ఓటు వేసినందుకే ఎంత మంది జీవితాలు నాశనం అయిపోయాయి ఇప్పటికైనా యువత మేల్కోవాలి... ఇంకొకసారి అవకాశం ఇవ్వండి అంటూ జగన్ రెడ్డి సిద్ధం సభలో చెప్తున్నారు జగన్ రెడ్డి నటన విశ్వరూపాన్ని చూపిస్తున్నారు నేను సిద్ధం మీరు సిద్ధమా అంటున్నారు అసలు దేనికి సిద్ధము ఎంతవరకు అర్థం కాలేదు రాష్ట్రాన్ని సర్వనాశనం చేయడంలో జగన్ సిద్ధంగా ఉన్నాడు ఇంకొక్కసారి అవకాశం ఇస్తే మన ఊరి తాడు మనమే వేసుకునే పరిస్థితి వస్తుందని ఇప్పటికైనా యువత ఆలోచించి రాష్ట్ర భవిష్యత్తు కోసం రోడ్డుమీదికి కావాలి జగన్ ప్రభుత్వాన్ని తరిమికొట్టాలి లేని పక్షంలో రాష్ట్రం సర్వ నాశనం అవుతుందని ఆయన ఎద్దేవా చేశారు.వైసిపి పాలనలో రాష్ట్రం 25యేళ్ళు వెనక్కి వెళ్ళిపోయింది గతంలో వచ్చిన పరిశ్రమలు వెనక్కి వెళ్లిపోయాయని ఇక ఒక్క పరిశ్రమ కూడా వచ్చే పరిస్థితి లేదని రాష్ట్ర అప్పుల ఊబిలో నిండిపోయిందని రాష్ట్రం దేశ చిత్రపటం లో ఉండాలంటే చంద్రబాబు నాయుడు ఒక్కడే దీనికి పరిష్కారం అని యువతీ,యువకుల్లారా ఒక్కసారి ఆలోచించండి..టిడిపికే ఓటు వేయండి లేని పక్షంలో అభివృద్ధి అనేది కనుచూపు మెడలో లేకుండా పోతుందని ఆయన వాపోయారు... రాష్ట్రంలో ఫీజు రీయంబర్స్మెంట్ అమలు కాక కొన్ని వేల మంది విద్యార్థులు సర్టిఫికెట్లు పొందక వేలమంది యువత జీవితాలను సర్వనాశనం చేసిన వ్యక్తి జగన్మోహన్ రెడ్డి... అదేవిధంగా రాష్ట్రంలో ఉన్న ఆస్తులు అన్ని జగన్ రెడ్డి తనకా పెట్టేస్తున్నాడని.. సచివాలయాన్నే తాకట్టు పెట్టిన ఘనుడు జగన్దేశ చరిత్రలో రాష్ట్ర చరిత్రలో రాష్ట్ర సచివాలయాన్ని తాకట్టు పెట్టిన ఏకైక వ్యక్తి జగన్మోహన్ రెడ్డి అని అసలు సచివాలయాన్ని తాకట్టు పెట్టిన విషయం తెలియగానే ఆంధ్ర ప్రజలు ఉలిక్కిపడ్డారని గతంలో ఆంధ్రప్రదేశ్ సచివాలయాన్ని ఎలా నిర్మించారు అని ప్రశ్నించిన జగన్ రెడ్డి ఇప్పుడు ఎలా తాకట్టు పెట్టుకుంటారని రవి నాయుడు ప్రశ్నించారు. నిర్మించడం చేతకాని జగన్ తాకట్టు పెట్టడం మటుకు చేతోందని రాష్ట్రంలో ఎక్కడ చూసినా ప్రభుత్వ భూములను బ్యాంకుల్లో తనకా పెడుతున్నారని విశాఖపట్నంలో ఉన్న భూములను రాష్ట్రంలో ఉన్న ఏ భూమి చూసినా తనకాలోనే ఉందని అప్పు తెచ్చి రాష్ట్రా న్ని పాలిస్తున్నాను అని చెప్పుకుంటున్న జగన్‌రెడ్డి జనంకి ఇచ్చింది 2 లక్షల కోట్లు.. అప్పు తెచ్చింది ఐదున్నర లక్ష కోట్లు మరి 3 .5 లక్ష కోట్లు ఏమైందని ఆయన జగన్‌ని ప్రశ్నించారు. ఆ డబ్బు జగన్మోహన్ రెడ్డి ప్యాలెస్‌లో ఉందా లేక ఆయన సతీమణి భారతి అకౌంట్‌లో ఉందా చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.

# ఎంఎస్ఏం ఈ సర్వే వేగవంతం చేయండి

## - జిల్లా జాయింట్ కలెక్టర్ పి.శ్రీనివాసులు

**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** సూక్ష్మ,చిన్న మధ్యతరహా పరిశ్రమల సర్వేను వెంటనే ప్రారంభించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ పి.శ్రీనివాసులు ఎంపీడీఓ మునిసిపల్ మీషనర్ లను ఆదేశించారు.జిల్లా జాయింట్ కలెక్టర్ ఆదివారం టెలి కాన్ఫరెన్స్ ద్వారా ఎంపీడీఓ మునిసిపల్ కమిషనర్ లతో మాట్లాడుతూ ఇంజనీరింగ్ అసిస్టెంట్‌లు వార్డు ఆమ్నెటీస్ సెక్రెటరీ లతో జిల్లాలో దాదాపు 60 వేల ఎంఎస్ఏంఈ ఎంటర్ప్రైజెస్ సర్వేలను ఈనెల 25 వ తేదీలోగా పూర్తిచేయాలని ఆదేశించారు. ఎంపీడీఓలు, మునిసిపల్ కమిషనర్ లను ప్రతిరోజూ సర్వే ప్రగతి నివేదికలను జనరల్ మేనేజర్ డిఐసికి సమర్పించాలని ఆదేశించారు. సర్వే చేసేటప్పుడు ఏవైనా సందేహాల నివృత్తికి పరిశ్రమల విస్తరణ అదికారులు డి.సంజీవ రాజు మొబైల్ నెం: 9849944553 నగరి, పలమనేరు కుప్పం నియోజకవర్గ మండలాలు,బి. శశిధర్ మొబైల్ నెం: 70936 31370 చిత్తూరు జిడి నెల్లూరు నియోజకవర్గ మండలాలు పి. ఓబులేసు మొబైల్ నెంబర్: 8985089837 పూతలపట్టు పుంగనూరు నియో జకవర్గ మండలాలు వారిని సంప్రదించాలని కోరారు. ఈవిడత లో జరిగే ఎం ఎస్ఏం ఈసర్వేలో మాన్యుఫాక్చరింగ్, సర్వీస్ తోపాటు వ్యాపార వాణిజ్య సంస్థల సర్వేను చేపడతారని తెలిపారు. అసోసియేషన్‌లు, ఇతర పరిశ్రమల అసోసియేషన్‌లు, వర్తక వాణిజ్య సంఘాలు సర్వే టీంకు సహకరించి సర్వేకు అవసరమైన వివరాలు అందించి సర్వేను విజయవంతం చేయవలసినదిగా కోరారు.



# నేడు శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి గరుడసేవ

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** శ్రీనివాసమంగాపురంలోని శ్రీకల్యాణ వేంకటేశ్వరస్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఐదో రోజైన సోమవారం రాత్రి విశేషమైన గరుడ వాహన సేవ అత్యంత వైభవంగా జరుగనుంది. రాత్రి 8.00 గంటల నుండి 10.00 గంటల వరకు తనకు ప్రీతిపాత్రమైన గరుడ వాహనంపై స్వామివారు భక్తులకు దర్శనమివ్వనున్నారు. శ్రీవారి బ్రహ్మోత్సవాల్లో గరుడ వాహనోత్సవం అతి ముఖ్యమైనది. గరుడ వాహనంపై ఉన్న శ్రీవారిని దర్శిస్తే మోక్షం కలుగుతోందని భక్తుల నమ్మకం. వేదాలు, ఆచార్యులు గరుడుడిని వేదస్వరూపుడిగా పేర్కొన్నారు.

**గరుడ వాహనానికి ప్రత్యేక ఏర్పాట్లు :** శ్రీవారి గరుడసేవకు ఆలయంలో టిటిడి ప్రత్యేక ఏర్పాట్లు చేస్తుంది. ఇందులో భాగంగా ఉద్యానవన విభాగం ఆధ్వర్యంలో ఆలయంలో ప్రత్యేక పుష్పాలంకరణలను, విద్యుత్ దీపాలంకరణలు పూర్తి చేశారు. భక్తులకు అన్నప్రసా దాలు, తాగునీరు, పాలు, మజ్జిగ పంపిణీ చేయనున్నారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ప్రత్యేక గ్యాలరీలు, టిటిడి విజిలెన్స్, పోలీస్ విభాగాలు సమన్వయంతో ట్రాఫిక్‌కు ఇబ్బం దులు లేకుండా వాహనాల పార్కింగ్, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిటమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టారు.

**శ్రీవారి లక్ష్మీకాసులహారం శోభాయాత్ర :** శ్రీనివాస మంగాపురంలోని శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం రాత్రి జరుగనున్న గరుడసేవలో స్వామివారికి అలంకరించేందుకు తిరుపతిలోని టిటిడి పరిపాలనా భవనం నుంచి లక్ష్మీహారాన్ని ఊరేగింపుగా తీసుకెళ్లనున్నారు. అక్కడి నుంచి లక్ష్మీహారం శోభాయాత్ర సోమవారం మధ్యాహ్నం 2.00 గంటలకు టిటిడి పరిపాలన భవనం నుండి ప్రారంభమవుతుంది. నగరంలోని ప్రముఖ కూడళ్లలో శోభాయాత్ర సాగి శ్రీనివాసమంగాపురానికి చేరుకుంటుంది.

**శ్రీఆండాళ్ అమ్మవారి మాలల ఊరేగింపు:** సోమవారం ఉదయం 7.00 గంటలకు తిరుపతిలోని శ్రీ గోవిందరాజస్వామి వారి ఆలయం నుంచి శ్రీ ఆండాళ్ అమ్మవారి మాలల ఊరేగింపు ప్రారంభమవుతుంది. ఇవి నగర వీధుల్లో ఊరేగింపుగా శ్రీనివాసమంగాపురానికి ఉదయం 11.00 గంటలకు చేరుకుంటుంది. శ్రీగోవిందరాజుల స్వామి ఆలయం నుంచి మంగళవాయిద్యాలు, పలువురు కళాకారులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తుండగా గొవింద నామస్మరణల మధ్య స్వామివారికి అండాల్ మాలను తీసుకురానున్నారు.

**నేడు కళ్యాణ వెంకన్నకు ఎమ్మెల్యే పట్టు వస్త్రాలు సమర్పణ:** శ్రీనివాసమంగాపురం శ్రీ కల్యాణ వేంకటేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలకు స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డిలు పట్టువస్త్రాలు సమర్పించనున్నారు. ఏటా గరుడ సేవ రోజున స్వామి వారికి పట్టువస్త్రాల సమర్పించడం ఆనవాయితీ. ఈ మేరకు సోమవారం వేకువజామున తుమ్మలగుంట శ్రీకల్యాణ వేంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. అనంతరం ఆధ్యాత్మిక పాదయాత్ర ప్రారంభమవుతుంది. భక్తి శ్రద్ధల నడుమ పట్టు వస్త్రాలతో బయలుదేరే ఆధ్యాత్మిక పాదయాత్ర తుమ్మలగుంట నుంచి నలందానగర్, విద్యానగర్, పేరూరు, తాటితోపు, చెర్లోపల్లి, పుదిపట్ల, పెరుమాళ్ల పల్లి, కాలూరు క్రాస్ మీదుగా శ్రీనివాసమంగాపురం వరకు కొనసాగనుంది. పాదయాత్రగా తరలివచ్చే భక్తుల సౌకర్యార్థం దారిపొడుగునా అన్న ప్రసాదాలు, తాగునీరు, మజ్జిగ ఏర్పాటు చేయనున్నారు.

జనం కోసమే సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు, నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గదర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం. మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్త ంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.

కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232

ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116

## బోయకొండ గంగమ్మకు పూజలు



**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** భక్తుల కల్పవల్లి బోయకొండ పై వెలసియుండు శ్రీ బోయకొండ గంగమ్మ ఆలయం లో ధర్మకర్తల మండలి అధ్యక్షుడు నాగరాజ రెడ్డి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతున్నది. ఈ కార్యక్రమంలో చైర్మన్ నాగరాజ రెడ్డి కమిటీ సభ్యులు స్వయంగా భక్తులకు అన్నప్రసాదాలు భక్తులకు అందజేసి ఆలయం లో భక్తుల సౌకర్యాలు మౌలిక వసతుల ఏర్పాట్లు గూర్చి భక్తులతో మాట్లాడి వారి అభిప్రాయాలు తెలుసుకొన్నారు. అనతి కాలం లోనె మంత్రి డా. పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి,ఎంపీ మిథున్ రెడ్డిల సలహా సూచనలు, సహకారంతో బోయకొండ నేడు బంగారు కొండగా కనపడుతున్నదని కర్ణాటక కోలార్‌కు చెందిన భక్తులు చైర్మన్‌కు తెలిపారు. రానున్న వేసివి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని ముందస్తుగా ఆలయానికి వచ్చే భక్తులకు, దేవస్థాన సిబ్బందికి చలివెంద్రాలు ఏర్పాటు చేయవలసిందిగా, మరికొన్ని సూచనలు ఛైర్మన్ నాగరాజా రెడ్డి ఈఓకి తెలిపారు. అనంతరం నేడు అమ్మవారి అభిషేక పూజలో పాల్గొన్న ఉభయ దారులకు ఛైర్మన్ నాగరాజ రెడ్డి అభిషేక ప్రసాదము ఇచ్చి ఆలయ మర్యాదలతో వారిని సత్కరించారు. ఈ కార్యక్రమం లోఈఓ చంద్రమౌళి, దేవస్థాన సిబ్బంది పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల కలయిక... ఓ అద్భుతం



ఆరిమాకులపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పూర్వ విద్యార్థుల కలయిక

**ఎస్‌ఆర్‌పురం, మేజర్‌న్యూస్:** 20 ఏళ్ల తర్వాత పూర్వ విద్యార్థులు అందరూ ఒక చోట కలవడం ఓ అద్భుతం పూర్వ విద్యార్థులు ఉపాధ్యాయులు అన్నారు. ఎస్‌ఆర్‌పురం మండలంలోని ఆరిమాకులపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశా లలో 2003, 2004 సంవత్సరంలో వారు పదవతరగతి చదువుకున్న వారు ఆదివారం ఆరిమాకులపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పూర్వ విద్యార్థుల సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సమ్మేళనానికి సుమారు 150 మంది విద్యార్థులకు గాను 50 మంది విద్యార్థులు పాల్గొన్నారు. వీరు వ్యాపారం, బిల్డర్‌గా, ఉపాధ్యాయుడిగా వివిధ రంగాల్లో స్థిరపడి ఉన్నత స్థితికి ఎదిగి వీరు పది మందికి ఉపాధి చూపుతూ ఆదర్శంగా నిలిచారని ఒకరికొకరు వారి ఆనందాన్ని పంచుకుంటూ ఆనందంగా గడిపారు. చదువుకునేటప్పుడు వారి గడిపిన జ్ఞాపకాలతో ఒకరికొకరు చెప్పుకుంటూ ఉత్సాహంగా వారి ఆనందాన్ని గురువులతో పంచుకున్నారు.తాము చదువుకున్న పాఠశాల అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని పూర్వ విద్యార్థులు అన్నారు. ఈ కార్యక్రమంలో రామచంద్రయ్య, మోహన్ నాయుడు, గోపీనాథ్, విశ్వనాథ్ ఆచారి, జగన్నాథ నాయుడు, శ్రీహరి, ధనలక్ష్మి ,ఊర్మిళ ఉపాధ్యాయుల బృందం, పూర్వ విద్యార్థులు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ కంచర్ల నుండి ప్రాణహాని ఉంది



**కుప్పం, మేజర్‌న్యూస్:** టీడీపీ ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ తనపై దాడిచేసి కులం పేరుతో దూషిం చారని కుప్పం పట్టణం లక్ష్మీపురంకు చెందిన విజయకుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. విజయ్ కుమార్ మాట్లాడుతూ. రెస్కో ఛైర్మన్ సెంథిల్ కుమార్‌పై ఎందుకు అనుచిత వాఖ్యలు చేస్తున్నారని ఎమ్మెల్సీని ప్రశ్నించగా తన పై పిడిగుద్దులతో దాడి చేశారన్నారు. ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ నుండి తనకు ప్రాణ హాని ఉందని, పోలీసులు తనకు రక్షణ కల్పించాలని కోరారు.

## 100 లీటర్ల నాటు సారా స్వాధీనం.. పారిపోయిన వ్యక్తి

**గుడిపాల మేజర్ న్యూస్:** చిత్తూరు వెస్ట్ ఇన్స్పెక్టర్ రవి శంకర్ రెడ్డి ఆధ్వర్యంలో గుడిపాల మండల ఎస్సై శ్రీనివాసులు అధ్యక్షతన రాసనపల్లి అటవీ ప్రాంతంలో నాటు సారా తయారు చేస్తున్నట్లు ముందస్తు సమాచారం మేరకు తనిఖీలు నిర్వహించగా, అందులో రాసనపల్లి గ్రామానికి చెందిన దేవదాసు పోలీస్ సిబ్బందిని చూసి పారిపోగా అక్కడ తయారు చేస్తున్న ధ్వంసం చేసి, తయారైన నాటు సారా సుమారు 100 లీటర్లు నాటు సారాను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై శ్రీనివాసులు తెలిపారు. ఈ సందర్భంగా మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఎవరైనా నాటు సారాను తయారు చేస్తున్నట్లు మా దృష్టికి వచ్చినట్లయితే తప్పకుండా ఎంతటి వారైనా అరెస్టు చేస్తామని పారిపోయిన ముద్దాయిని వెంటనే అరెస్టు చేస్తామని తెలిపారు.





# శ్రీవారి సేవలో పలువురు ప్రముఖులు

**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమల శ్రీవారిని పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. ఆదివారం ఉదయం విఐపీతెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి సాంబశివరావు నాయుడు, మధ్యప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ దుప్పల వెంకటరమణ, ఏపీ ప్రభుత్వ చీఫ్ విప్ శ్రీకాంత్ రెడ్డి, ఎమ్మెల్సీ కళ్యాణిలు, తిరుపతి జిల్లా కలెక్టర్ లక్ష్మీ షా లు వేర్వేరుగా శ్రీవారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శనానంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం అందించగా%ో%. ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు. అలాగే తిరుమల శ్రీవారిని ఏపీ సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మెరుగు నాగార్జున దర్శించుకున్నారు. ఆదివారం ఉదయం కుటుంబ సభ్యులతో కలసి స్వామి వారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శనానంతరం రంగనాయకుల మండపం లో వేదపండితులు వేదాశీర్వచనం అందించగా ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేసారు. ఆలయం వెలుపల మంత్రి మెరుగు నాగార్జున మీడియాతో మాట్లాడుతూ సీఎం జగన్ నే మళ్లీ రాష్ట్రానికి ముఖ్యమంత్రి కావాలని మా అందరి కోరిక అని అన్నా రు. 14 ఏళ్ళు సీఎంగా ఉన్న చంద్రబాబు 175 స్థానాల్లో అభ్యర్థులను పెట్టలేక అనేక పార్టీలతో పొత్తు పెట్టుకున్నారని స్పష్టం చేశారు. రాష్ట్రాన్ని పక్క దోవ పట్టించేందుకు చంద్రబాబు ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. మోసకారి రాజకీయాలు ఈ రాష్ట్రంలో పనిచేయవన్నారు. గత ఎన్నికల్లో పవన్ కళ్యాణ్ కు జనాలు బాగానే వచ్చారని, కానీ



రెండు స్థానాల్లో గెలవలేక పోయాడని గుర్తుచేశారు. ప్రజల అండదండలు సిఎం జగన్‌కు పుష్కలంగా ఉన్నాయ న్నారు. అలాగే వైసీపీ ఎంపీ గోరంట్ల మాధవ్ దర్శించుకున్నారు. ఆదివారం ఉదయం కుటుంబ సభ్యులతో కలసి స్వామి వారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శనానంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం అందించగా.. ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేసారు. ఆలయం వెలుపల హిందూపురం వైసీపీ ఎంపీ గోరంట్ల మాధవ్ మీడియాతో మాట్లాడుతూ సోసియల్ మీడియాలో పార్టీ మారుతున్నారన్న ప్రచారం అవాస్తవమన్నారు. అనేక రకాల ప్రచారం సోసియల్ మీడియాలో సాగడం సర్వ సాధారణమని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో ఎంపీగా పోటీ చేయాలా వద్దా అనేది పార్టీ అధిష్టానంతో చర్చలు సాగుతున్నాయని తెలిపారు.



## సుండుపల్లి కిరణ్మయికి ఎస్వీయూ డాక్టరేట్



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** ఎస్వీయూ రసాయన శాస్త్ర విభాగం పరిశోధక విద్యార్థిని సుండుపల్లి కిరణ్మయికి డాక్టరేట్ ప్రదానం చేసినట్లు వర్శిటీ పరీక్షల నియంత్రణ అధికారి దామ్లా నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. రసాయన శాస్త్ర విభాగం ఆచార్యులు, ఎస్వీయూ పూర్వపు ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యు రాలు ఆచార్య జి. మాధవి మార్గదర్శకత్వములో " ఫ్యాబ్రికేషన్ ఆఫ్ ఎలక్ట్రోకెమికల్ సెన్సార్ ఫర్ బయో మెడికల్ అప్లికేషన్స్ " అను అంశంపై పరిశోధన గ్రంథాన్ని వర్సిటీకి సమర్పించినట్లు వివరించారు. కిరణ్మయి పలు జాతీయ, అంతర్జాతీయ పరిశోధనా జర్నల్స్ లలో అనేక పరిశోధనా పత్రాలను ప్రచురించారు. అనేక జాతీయ, అంతర్జాతీయ పరిశోధనా సదస్సు లలో పాల్గొని అనేక పరిశోధనా పత్రాలను సమర్పించినట్లు వివరించారు. సుండుపల్లి కిరణ్మయికి డాక్టరేట్ డిగ్రీ అవార్డు రావడం పట్ల పలువురు ఆచార్యులు, పరిశోధకులు, బంధు మిత్రులు శుభాకాంక్షలు తెలిపారు.

## ఉచిత వైద్య శిబిరం విజయవంతం



**మంగళం మేజర్ న్యూస్:** తిరుపతి యశోద నగర్ లోని ఎంబి భవన్ లో వేమన విజ్ఞాన కేంద్రం, ప్రజా ఆరోగ్య పరిరక్షణ వేదిక ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత వైద్య, మందుల పంపిణీ శిబిరం విజయవంతంగా నిర్వహించారు. ఈ శిబిరానికి సంకల్ప, కృష్ణ తేజ డెంటల్ కాలేజ్ ఆసుపత్రి వైద్యులు రోగులకు ఉచితంగా పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వేమన విజ్ఞాన కేంద్రం ప్రధాన కార్యదర్శి ఎం నాగార్జున మాట్లాడుతూ పేద ప్రజలు వైద్యం కోసం వేలాది రూపాయలు ఖర్చు పెట్టలేక ఇబ్బందులకు గురవుతున్నారని అలాంటి వారికి కోసం వేమన విజ్ఞాన కేంద్రం, ప్రజా ఆరోగ్య పరిరక్షణ వేదిక ఆధ్వర్యంలో ఈ ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో వేమన విజ్ఞాన కేంద్రంసభ్యులు 'డా"జాలేశ్వర్ రావు, ఓ.వెంకటరమణ, ముని లక్ష్మీ, తహసున్నిసా,హేమలత, కుప్పస్వామి, ప్రజారోగ్య పరిరక్షణ కమిటీ నాయకులు బాలకృష్ణ,ముఖేష్, కిరణ్ ,రాజేష్ శ్రీనివాస్ నాగరాజ సంకల్ప ఆసుపత్రి మార్కెటింగ్ మేనేజర్ ఆసిఫ్ ,డాక్టర్లు వాణిరెడ్డి మొగిలీశ్వరి, శ్రీనివాస్,చదలవాడ డెంటల్ కాలేజి వైద్యులు డా" శిరీష,డా"అక్షయ వారి వైద్యబృదం పాల్గొన్నారు.

## అమరాలో ఘనంగా వార్షికోత్సవ సంబరాలు

**రేణిగుంట మేజర్‌న్యూస్:** మాతృభూమి సేవకై అమెరికా నుండి ఆంధ్రప్రదేశ్‌కి వచ్చామని సేవ అనే నినాదం అంటే వైద్య పరంగా సేవ కూడా చేయచ్చు అని ప్రజలకు సేవ చేయడానికి తాము హాస్పిటల్ నెలకొల్పామని అమర హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ గౌరీనేని ప్రసాద్ స్పష్టం చేశారు. కరకంబాడి సమీపంలో గల అమర ఆసుపత్రి నందు మూడవ వార్షికోత్సవ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముందుగా చిన్న పిల్లలు నృత్యాలతో అలరించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా డా.గౌరీనేని ప్రసాద్ మాట్లాడుతూ తమ ప్రాంత ప్రజలకు సేవ చేయడానికి అమర హాస్పిటల్‌ను స్థాపించామన్నారు. డా.గౌరినేని రమాదేవి మాట్లాడుతూ ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశంతో అమర ఆసుపత్రిని నిర్మించామన్నారు. ఈ మూడు సంవత్సరాల్లో ఎన్నో సవాళ్లు అధిగమించి విజయం సాధించామన్నారు. గల్లా అరుణ కుమారి మాట్లాడుతూ అమర ఆసుపత్రిలో అద్భుతమైన చికిత్సలను డాక్టర్లు అందిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిజీఎం శ్రీధర్, సీ ఓ ఓ డా.మధుసూధన్‌రావు, డా.వరుణ్, డా.దుర్గ ప్రసాద్, డా.హర్షితరెడ్డి, డా. వెంకట కృష్ణ, అమర ఆసుపత్రి చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ వేణుగోపాల్, అమర ఆసుపత్రి డాక్టర్లు సిబ్బంది పాల్గొన్నారు.



## కృపా లక్ష్మికి భారీ విజయంతో గెలిపిస్తాం



**ఎస్ఆర్ పురం మేజర్ న్యూస్:** గంగాధర్ నెల్లూరు నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కళాతూరు కృపాలక్ష్మికి భారీ విజయంతో గెలిపిస్తాం తెలిపిన ఎస్ఆర్ పురం జడ్పిటిసి రమణ ప్రసాద్ రెడ్డి స్పష్టం చేశారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కే నారాయణస్వామి ముద్దుల కుమార్తె రాష్ట్ర వైఎస్ఆర్సిపి మహిళ నాయకురాలు గంగాధర నెల్లూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి . కళతూరు కృపా లక్ష్మి ని ఆదివారం పుత్తూరు క్యాంప్ కార్యాలయంలో డిప్యూటీ సీఎం కే నారాయణస్వామి ఆధ్వర్యంలో ఎస్ఆర్ పురం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా సన్మానించారు. అనంతరం వచ్చే ఎన్నికల్లో ఎవరు ఎన్ని కుళ్ళు కుతంత్రాలు చేసిన మళ్లీ అధికారంలోకి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రావడం ఖాయమని రెండోసారి మన రాష్ట్ర ముఖ్యమంత్రి ముఖ్యమంత్రి రావడం ఖాయమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి రమణ ప్రసాద్ రెడ్డి ,జనార్ధన్, మండల పార్టీ అధ్యక్షులు మణి, సర్పంచులు హరిత కుప్పయ్య, గుండు మని, దిలీప్ రెడ్డి, నాయకులు జయన్న వైఎస్ఆర్పీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

### మహిళా అభ్యున్నతికి కృషి చేస్తా.....

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్**

మహిళల అభ్యున్నతికి కృషి చేస్తానని జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలుగా ఎన్నికైన మోహ్సిన బేగం అన్నారు. ఆదివారం ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ తిరుపతి జిల్లా పరిధిలో మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలపై, స్థానిక మహిళ నాయకత్వం సహకారంతో పోరాడుతానని స్పష్టం చేశారు. తనకు ఈ పదవి బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు తాంతియా కుమారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. సుభాషిణి, భాను, జభినా బేగం, కుమారి పాల్గొన్నారు.

## జయహెూ బీసీని విజయవంతం చేయండి : నరసింహ యాదవ్ పిలుపు



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్...** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు, జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పిలుపుమేరకు ఈనెల 5వ మంగళవారం మంగళగిరిలో జరిగే జయహెూ బిసి సభను విజయవంతం చేయాలని టిడిపి తిరుపతి పార్లమెంట్ అధ్యక్షులు నరసింహ యాదవ్ పిలుపునిచ్చారు. ఆదివారం తిరుపతి పార్లమెంట్ కార్యాలయంలో జరిగిన బీసీ కులాల సాధికారిక కన్వీనర్లు, కుల సంఘాల నాయకులతో కలిసి చర్చించడానికి ముఖ్యఅతిథిగా పార్లమెంట్ అధ్యక్షులు గొల్ల నరసింహ యాదవ్ హాజరై మాట్లాడారు. మంగళగిరిలో జరిగే జయహెూ బీసీ సభకు సు మారు పది లక్షల మందితో హాజరవు తున్నారని, ప్రతి నియోజక వర్గము ను ండి తిరుపతి పార్లమెంటు పరిధిలో 500 మంది చొప్పున పాలొనాలన్నారు. ప్రయాణానికి తగిన ఏర్పాట్లు కూడా చేసుకోవాలని పిలుపు నిచ్చారు. బీసీ కు లాలకు తగిన ప్రాధాన్యత కల్పించాలని జరగబోవు బహిరంగ సభలో బీసీ డిక్లరేషన్ ఉంటుందన్నారు. కాబట్టి తి రుపతి పార్లమెంట్ పరిధిలోని అన్ని ని యోజకవర్గాల బిసి కుల సంఘ నాయ కులు, కన్వీనర్లు బీసీ డిక్లరేషన్ ఫారాలను జిల్లా కార్యాలయంలో అందజేయాల న్నా రు.తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుండి బీసీలకు తగిన ప్రాధాన్యత కల్పిస్తూ ఆనాటి నందమూరి తారక రామారావు నుండి అదే స్ఫూర్తితో నారా చంద్రబాబు నాయుడు నే టి వరకు ఆర్థికంగా రాజకీయంగా బీసీ లకు తగిన ప్రాధాన్యత ఇస్తున్నారని చెప్పా రు. ఇటీవల విడుదల చేసిన మినీ మేనిపె ,స్టోలో బీసీల రక్షణ చట్టం కల్పించే విధం గా కృషి చేయడం హర్షనీయమని పేర్కొ న్నారు. రానున్న ఎన్నికల్లో బీసీ కులాల కృషితో అత్యధిక మెజారిటీ సాధించి చంద్ర బాబును ముఖ్య మంత్రిగా చేయటానికి కృషి చేయాలని కోరారు. ఈ సమావేశానికి బి సి సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి స్వామి యాదవ్, బీసీ సెల్ తిరుపతి పార్లమెంట్ అధ్యక్షులు రుద్రకోటి సదాశివం, బీసీ సెల్ జిల్లా కార్యదర్శులు ఆనంద యాదవ్, చెంబకూరు రాజయ్య, తిరుపతి పార్లమెంట్ కార్యాలయం కార్యదర్శి చేజర్ల మనోహనాచారి, బీసీ సెల్ అధ్యక్షులు విశ్వనాథం, గాండ్లసాధికారిక రాష్ట్ర సభ్యులు జగన్నాథం, యాదవ సాధికారిక రాష్ట్ర సభ్యులు సత్తు మధుసూదన్ యాదవ్, రజక సాధికారిక రాష్ట్ర సభ్యులు శంకరన్ పార్లమెంట్ సాధికారిక కన్వీనర్లు రజక అశోక్, మొదలియార్ జయ కుమార్, పాల ఏకిరి వెంకట కృష్ణయ్య, ముదిరాజ్ జ్ఞాన శేఖర్, శాలివాహన ఆముదాల తులసీదాస్, శంభోల హరినాథ్, శ్రీనివాసులు, గంధం బాబు పాల్గొన్నారు.

## బిసి డిక్లరేషన్ సభను విజయవంతం చేయండి

### టిడిపి బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు రుద్రకోటి సదాశివం పిలుపు




**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్** ...ఈనెల 5వ తేదీ మంగళగిరిలో జరిగే బీసీ డిక్లరేషన్ మహాసభను విజయవంతం చేయాలని టిడిపి బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు రుద్రకోటి సదాశివం పిలుపునిచ్చారు. ఆదివారం ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో నాలుగు సంవత్సరాల తొమ్మిది నెలల వైసిపి పరిపాలనలో వెనుకబడిన వర్గాలకు ప్రభుత్వం అన్యాయం చేసిందని బోయబట్టారు. రాష్ట్రంలోని బీసీ హాస్టల్ , రెసిడెన్షియల్ భవనాలు కమ్యూనిటీ భవనాలు ఆగిపోయాయి అన్నారు. దీనికి తోడు, బీసీ సబ్ ప్లాన్ నిధులు కార్పొరేషన్ నిధులు దారి మళ్ళీ ఇచ్చి బీసీలకు తీరని అన్యాయం ప్రభుత్వం చేసిందన్నారు. మరోపక్క చేతి వృత్తిలు కుల వృత్తులకు ఆదరణ పథకం ఆపేసి వైసిపి ప్రభుత్వం తీరని ద్రోహం చేసిందన్నారు. గత టిడిపి పనుల్లో చంద్రబాబు బీసీలను అన్ని విధాలుగా ఆర్థికంగా రాజకీయంగా ఎదగనిచ్చారన్నారు. ఐదో తేదీన మంగళగిరిలో జరిగే బిసి మహా సభకు ముఖ్యఅతిథిగా చంద్రబాబు నాయుడు, నారా లోకేష్, అచ్చం నాయుడు, కొల్లు రవీంద్ర, యనమల రామకృష్ణుడు హాజరవుతారని, ఈ సభలో రాష్ట్రంలో బీసీలు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించి బిసి డిక్లరేషన్ విడుదల చేస్తారన్నారు. ఈ సభకు తిరుపతి పార్లమెంట్ లోని టిడిపి బిసి కులాల కమిటీ నాయకులు హాజరుకావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి బీసీ సాధికారక కమిటీ నేతలు ఆముదాల తులసీదాస్, రామయ్య, మధుసూదన్ యాదవ్, విశ్వనాథం,, సత్యవతి, అశోక్ భక్తవత్సలం, శ్రీనివాసులు, వెంకట ముని,శంకర్, సాంబశివ పాల్గొన్నారు.

## సర్వభూపాల వాహనంపై కాళీయమర్ధనుడి అలంకారంలో శ్రీనివాసుడు

తిరుపతి రెవెన్యూ మేజర్ న్యూస్ : శ్రీనివాసమంగాపురం శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివారి బ్రహ్మోత్సవాల్లో ఆదివారం రాత్రి శ్రీదేవి, భూదేవి సమేత శ్రీనివాసుడు కాళీయమర్ధనుడి అలంకారంలో సర్వభూపాల వాహనంపై అభయమిచ్చారు. రాత్రి 7 గంటలకు స్వామివారు నాలుగు మాడ వీధుల్లో విహరించి భక్తులను కటాక్షించారు. వాహనం ముందు భక్తజన బృందాలు చెక్కభజనలు, కోలాటాలతో స్వామివారిని కీర్తిస్తుండగా, మంగళవాయిద్యాల నడుమ స్వామివారి వాహన సేవ కోలాహలంగా జరిగింది. భక్తులు అడుగడుగునా కర్పూరహారతులు సమర్పించి స్వామివారిని దర్శించుకున్నారు. వాహనసేవలో ఆలయ ప్రత్యేక శ్రేణి డెప్యూటీ ఈవో వరలక్ష్మీ, విజివో బాలిరెడ్డి, ఏఈవో గోపినాథ్, వైఖానస ఆగమ సలహాదారులు మోహన రంగాచార్యులు, సూపరింటెండెంట్ శ్రీ వెంకటస్వామి, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ కిరణ్ కుమార్ రెడ్డి, ఆలయ అర్చకులు బాలాజి రంగచార్యులు పాల్గొన్నారు.

## పల్స్ పోలియో విజయవంతం డిఎల్‌డివో సుశీల దేవి



**రామచంద్రాపురం,మేజర్ న్యూస్...**పోలియో రహిత సమాజ స్థాపనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని డి ఎల్ డి ఓ సుశీల దేవి అన్నారు. రామచంద్రపురం లో పల్స్ పోలియో విజయవంతమైందని పేర్కొన్నారు. మండలంలోని సి రామాపురం పంచాయతీలో ని లోకమాతాపురం ప్రాథమిక పాఠశాలలో చిన్నారులకు పోలియో చుక్కలను వేశారు. మండలంలో 94% పోలియో చుక్కలు వేసామని డి ఎల్ డి వో సుశీల దేవి తెలిపారు. కమ్మపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ జావిద్ స్థానిక ఎంపిటిసి రాజేష్ చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. కుప్పం బాదూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ పూర్ణ ఆధ్వర్యంలో పోలియో చుక్కలు వేశారు కుప్పం బాదూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో 98 శాతం పోలియో చుక్కలు వేయడం పూర్తయిందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ఉషారాణి, ఎంపీడీవో ప్రత్యూష పంచాయతీ కార్యదర్శి పద్మారాణి ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ఉత్సాహంగా టీటీడీ ఉద్యోగుల క్రీడాపోటీలు

**తిరుపతి రెవెన్యూ మేజర్ న్యూస్ :** టిటిడి ఉద్యోగుల క్రీడా పోటీలు ఉత్సాహంగా జరుగుతున్నాయి టీటీడీ ఉద్యోగుల క్రీడాపోటీల్లో ఆదివారం షటిల్ బ్యాడ్మింటన్ 45 ఏళ్లు పైబడిన ఉద్యోగుల డబుల్స్ పోటీల్లో రమేష్, శ్రీనివాసమూర్తి జట్టు విజయం సాధించగా, వెంకటరమణ, వాసు జట్టు రన్నరప్ గా నిలిచింది. 45 ఏళ్ల లోపు ఉద్యోగుల డబుల్స్ పోటీల్లో రాజశేఖర్, ప్రతాప్ జట్టు విజయం సాధించగా, బాలకృష్ణారెడ్డి, వెంకటరమణ నాయక్ జట్టు రన్నరప్ గా నిలిచింది. 45 ఏళ్ల లోపు ఉద్యోగుల సింగిల్స్ పోటీల్లో రాజ శేఖర్ విజయం సాధించగా, వేణుగోపాల్ రన్నరప్ గా నిలి చారు. 45 ఏళ్లలోపు క్యారమ్స్ మహిళల సింగిల్స్ పోటీల్లో అలేక్య విజయం సాధించగా, బి. గిరిజాకుమారి రన్నర్ గా నిలిచారు. వాలీబాల్ పోటీల్లో రామకృష్ణ జట్టు విజయం సా ధించగా, వెంకటేశ్వర్లు నాయుడు జట్టు రన్నరప్ గా నిలిచారు.



## టిటిడి హెల్త్ లో తొలగించిన కార్మికులను విధుల్లోకి తీసుకోవాలి!

### సిఐటియు నేతలు డిమాండ్




**తిరుపతి (అర్బన్) మార్చి 3 (మేజర్ న్యూస్)...** తిరుమలలో హెల్త్ విభాగంలో తొలగించిన కార్మికులను తిరిగి విధుల్లోకి తీసుకోవాలని కోరుతూ ఆదివారం స్థానిక యశోద నగర్ లోని సిఐటియు కార్యాలయంలో జరిగిన ప్రెస్ మీట్ కార్యక్రమంలో టిటిడి కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షులు టి. సుబ్రమణ్యం,సిఐటియు నగర ప్రధాన కార్యదర్శి కే వేణుగోపాల్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సిఐటియు నేతలు మాట్లాడుతూ దాదాపు 20 సంవత్సరాలు పైబడి పనిచేస్తున్న 300 మందిని కార్మికులను అకారణంగా తొలగించడం అన్యాయం అన్నారు. కొత్తగా టెండర్ తగ్గించుకున్న డస్టర్ కంపెనీ,పిఎన్ఎస్ కంపెనీ, చైతన్య జ్యోతి కంపెనీలు గతంలో పని చేస్తున్న కార్మికులందరినీ విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. అకారణంగా కార్మికుల కడుపులు కొట్టడం మంచిది కాదన్నారు. ఇదే పనిపై ఆధారపడి బ్రతుకుతున్న దళిత,బడుగు,బలహీన వర్గాల కార్మికులను ఎలా తొలగిస్తారని ప్రశ్నించారు. కార్మికులకు జరిగిన అన్యాయంపై లేబర్ కోర్టులో ఫిర్యాదు చేస్తామని,టీటీడీ పరిపాలన భవనం వద్ద ఆందోళన కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు. కొంత మంది చాలా దౌర్జన్యంగా, ఇష్టానుసారంగా,తమదే పెత్తనం అనే ధోరణితో వ్యవహరించడం మంచిది కాదన్నారు. తమ మాట వినని కార్మికులను తొలగిస్తామని బెదిరింపులకు పాల్పడుతున్నారని అన్నారు. టిటిడి చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి జోక్యం చేసుకొని తొలగించిన కార్మికులందరినీ విధుల్లోకి తీసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని సిఐటియు నేతలు కోరారు. సిఐటియు నేతలు ఎం.మాధవ్,ఏ. రాధాకృష్ణ,పి. రమేష్ బాబు,తంజావూరు మురళి, కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ నాయకులు ఎం. రఘు, సిద్దు,ప్రభాకర్, మహిళా కార్మికులు పాల్గొన్నారు

## చక్కని ఆరోగ్యమైన జీవితానికి రెండు చుక్కలు



**గంగవరం మేజర్ న్యూస్...** చక్కని ఆరోగ్యమైన జీవితానికి రెండు పోలియో చుక్కలు వేయించండని కలగటూరు ఎంపీటీసీ భారతి మహేష్, సర్పంచ్ ఈశ్వరమ్మ పేర్కొన్నారు. మండలం లోని కలగటూరు పంచాయతీ మండల పరిషత్ పాఠశాల లో ఆదివారం ఎంపీటీసీ భారతిమహేష్ మరియు సర్పంచ్ ఈశ్వరమ్మ అధ్యక్షతన పల్స్ పోలియో కార్యక్రమం 98% విజయవంతంగా జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాట్లాడుతూ ఐదు సంవత్సరాల లోపల వయస్సు గల పిల్లలకు వారి తల్లిదండ్రులు ఖచ్చితంగా పోలియో చుక్కలు వేయించాలని,అలా వేయిస్తే తమ పిల్లలను పోలియో మహమ్మారినుండి కాపాడుకోవచ్చునని వారు అన్నారు. రెండే రెండు చుక్కలతో పోలియోను తరిమి కొడదామని, అదే రెండు వేయించకుండా నిర్లక్ష్యం చేస్తే ఒక నిండు జీవితాన్ని కోల్పోతారని వారు తెలిపారు. ఈ పోలియో చుక్కలు ప్రభుత్వం ఉచితంగా సరఫరా చేస్తుందని,ఈ సందర్భంగా ఎంపీటీసీ మరియు సర్పంచ్ లు పిల్లలకు రెండు చుక్కలు పోలియో చుక్కలు వేసి ప్రారంభించారు. డాక్టర్ శ్రీనివాసులు,ఎమ్ఎల్ హెచ్ పి మౌనిక, ఏఎన్ఎం ధన భాగ్యం, ఆశ వర్కర్ సుమిత్ర, అంగన్వాడి టీచర్ నారాయణమ్మ పాల్గొన్నారు.



ఇంటింటికి బొజ్జల కార్యక్రమంలో బొజ్జల సుధీర్ రెడ్డి

# బొజ్జల కుటుంబాన్ని ఆదరించండి

## - తెలుగుదేశం పార్టీ నేత బొజ్జల సుధీర్ రెడ్డి

**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్:** ఇంటింటికి మీ బొజ్జల కార్యక్రమంలో భాగంగా శ్రీకాళహస్తి నియోజకవర్గం ఏర్పేడు మండలం పాపానాయుడు పేట నందు శ్రీకాళహస్తి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి బొజ్జల సుధీర్ రెడ్డ ఇంటింటి తిరిగి తెలుగుదేశం పార్టీకి మద్దత్తు ఇచ్చి గోపాలన్న పాలన తీసుకు రావాలని కోరారు, ఈ సందర్భంగా బొజ్జల సుధీర్ రెడ్డికి తెలుగుదేశం పార్టీ నాయకులు ఘన స్వాగతం పలికారు. పూలతో, మంగళ హారతులతో మహిళలు పలికారు. వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని ఆదరించాలని, ప్రతి ఇంటికి వెళ్లి బొజ్జల సుధీర్ రెడ్డి అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, మండల కార్యకర్తలు పాల్గొన్నారు.

# పోలియో రహిత దేశంగా భారత్

**రెండు చుక్కలతో పోలియో దూరం మాజీ జెడ్పిటిసి గురువారెడ్డి**

**ఎస్ఆర్ పురం మేజర్ న్యూస్ :** పురిటి బిడ్డ నుంచి ఐదేళ్ల లోపుచిన్న పిల్లల్లకు వేస్తున్న పల్స్ పోలీయో కార్యక్రమాని ఎస్ఆర్ పురం మండలంలోని పిల్లారి కుప్పం సచివాలయంలోని పోలియో రహిత దేశంగా భారత దేశం ఇప్పటికే గుర్తింపు పొందింది. ఈ నేపథ్యంలో ప్రభుత్వం ఈ నెల 3 వ తేదీన ఎస్ఆర్ పురం పరిధిలో ఆదివారం ఉదయం నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఈ కార్యక్రమం నిర్వహించినట్లు మండల వైద్యాధికారి డాక్టర్ సందీప్ రాజ్ తెలిపారు ఈ కార్యక్రమాన్ని మాజీ జడ్పీటీసీ గురువారెడ్డి ఈసందర్భంగా మాట్లాడుతూ చిన్నారులు పోలియో వైకల్యం వల్ల జన్మించ కుండా ఉండేందుకు ఈ చుక్కల మందు తల్లిదండ్రులు పిల్లలకు వేయించాలని సూచించారు. పిల్లారి కుప్పం సచివాలయం లో చిన్నపిల్లల కు పల్స్ పోలియో చుక్కలు వేశారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు డాక్టర్ సందీప్ రాజ్, మాజీ జెడ్పిటిసి గురువారెడ్డి ,ఏ ఎన్ ఎం లు,ఆశా వర్కర్లు, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.



# కపిలతీర్థంలో ఆకట్టుకున్న వేణుగానం

**తిరుపతి రెవెన్యూ మేజర్ న్యూస్ :** శ్రీ కపిలేశ్వర స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో మూడో రోజైన ఆదివారం రాత్రి శ్రీ వెంకటేశ్వర సంగీత, నృత్య కళాశాల మరియు శ్రీ వెంకటేశ్వర నాదస్వర, డోలు పాఠశాల ఆధ్వర్యంలో నిర్వహించిన సంగీత, నృత్య కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఇందులో భాగంగా ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన వేదికపై కళాశాల గాత్ర విభాగం అధ్యాపకులు శ్రీమతి బి.చిన్నమదేవి శిష్య బృందం పలు సంకీర్తనలను రాగయుక్తంగా ఆలపించారు. ఇందులో పాహిమాం శ్రీ నమో భూతనాథం చంద్రశేఖర వరలీల గాన లోల... తదితర కీర్తనలతో కార్యక్రమం ఆద్యంతం ఆకట్టుకుంది. ఈ కార్యక్రమానికి వయోలిన్ పై సంకీర్త్ కుమార్, కీబోర్డ్ పై భరద్వాజ, మృదంగం పై పూర్వ ప్రిన్సిపాల్ యం.సుధాకర్, తబలాపై కె.యస్.ఆర్. బుజ్జి సహకారం అందించారు. అనంతరం కళాశాల వయోలిన్ విభాగం అధ్యాపకులు డాక్టర్ పూర్ణ వైద్యనాథన్ బృందం వయోలిన్ వాద్య కార్యక్రమం జరిగింది. నవీన్ కుమార్, యువరాజ్ వయోలిన్ మీద, డోలు మీద చంద్రశేఖర్ సహకారం అందించారు. ఆనంద నిటల ప్రకాశం, పార్వతీ పతిం, సభాపతికిదే, మొదలైన కీర్తనలతో శ్రోతలను రంజింపజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా. ఉమా ముద్దుబాల పాల్గొన్నారు.









# వేడుకగా భక్త కన్నప్ప ధ్వజారోహణ



**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా పరమేశ్వరుని పరమ భక్తుడైనా భక్త కన్నప్ప ధ్వజారోహణం ఆదివారం సాయంత్రం వేడుకగా నిర్వ హించారు. భక్తుడైనా కన్నప్పకు తొలి పూజ చేసి మహాశివరాత్రి బ్రహ్మో త్సవాలకు అంకురార్పణ చేశారు. ఆలయ అలంకార మండపంలో శివ పార్వతులకు, కన్నప్ప ఉత్సవ మూర్తు లకు అలంకరణలు చేశారు. వేదపం డితులు కర్పూర నీరజనాలు పలికారు. అనంతరం శివనామస్మరణల నడుమ ఉత్సవర్లను ఊరేగింపుగా భక్త కన్నప్ప కొండ పైకి చేర్చారు. వేదపండితులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. నిర్ణయించిన శుభగడియల్లో శాస్త్రోక్తంగా కన్నప్ప ద్వాజారోహణ మహా క్రతువును నిర్వహించి మహాశివరాత్రి ఉత్సవాలకు సకల దేవతలకు, ఋషులకు, మునులకు కిన్నెర కింపురుషులకు ఆహ్వానం పలికారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం మాజీ చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు, మాజీ పాలకమండలి సభ్యులు శ్రీకాళహస్తి శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి పవిత్ర రెడ్డి, వైఎస్ఆర్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఐదు సంవత్సరాలు లోపు పిల్లలకు పోలియో చుక్కలు

**శ్రీకాళహస్తి మేజర్న్యూస్ :** శ్రీకాళహస్తి నియోజకవర్గంలో ఐదు సంవత్సరాలలో పిల్లలకు ఆదివారం పోలియో డ్రాప్స్ చేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో సంబంధిత పిహెచ్సి సిబ్బంది, ఆశా వర్కర్లు, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు, శ్రీకాళహస్తి పట్టణం శ్రీప్రసన్న వరదరాజుల స్వామి గుడి వద్ద 14, 25 వార్డుల రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పోలియో చుక్కల కార్యక్రమానికి ముఖ్య అతిథిగా దేవస్థానం మాజీ చైర్మన్, వైయస్సార్ సిపి నాయకులు అంజూరు తారక శ్రీనివాసులు పోలియో చుక్కలను ప్రారంభించడం పల్స్ పోలియో కేంద్రాలలో స్కౌట్స్ అండ్ గైడ్స్ సేవలు, భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ కి చెందిన 70 మంది స్కౌట్స్ అండ్ గైడ్స్ సేవలు అందించారు. 14 కేంద్రాలలో వారు 5 సంవత్సరాల లోపు చిన్నపిల్లలను తీసుకువచ్చి పోలియో చుక్కలు వేయించేందుకు సహాయపడ్డారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యాలయ కమీషనర్ టి. రమేష్ బాబు, సహాయ కమీషనర్ సి. పార్వతి, యూత్ చైర్మన్ ఎస్ కె. అజారుద్దీన్, స్కౌట్ మాస్టర్లు మురళి, ధనుష్, సుబ్రహ్మణ్యం, లీడర్ మహేంద్ర తదితరులు పాల్గొన్నారు. తొట్టంబేడు మండలంలో పోలియో ఆదివారం 34 బూత్ లలో పోలియో చుక్కల కార్యక్రమం 1 నుండి 5 సంవ:ల మధ్య ఉన్న పిల్లలకు పోలియో చుక్కలు వేస్తున్నారు. తొట్టంబేడు పి. హెచ్.సి19 బూత్ లలో వేస్తున్నారు. పొయ్యలో మండల ప్రజా పరిషత్ అధ్యక్షుల వారు, మండల పరిషత్ అభివృద్ధి అధికారి, మండల మెడికల్ ఆఫీసర్స్ సచివాలయం సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశ



వర్కర్స్ పాల్గొన్నారు, శ్రీకాళహస్తి మండలం చుక్కలనిడిగల్లు గ్రామం పంచాయతి ఆఫీసులో పల్స్ పోలియో ప్రోగ్రాం కార్య క్రమం నందు పోలియో డ్రాప్స్ వేయుచున్న సర్పంచ్ చుక్కల కిరణ్, ఎంపిహెచ్ఏ కె .విజయ కుమారి , ఆశా పి .హేమావతి , అంగన్వాడీ టీచర్ మేనకా, హెల్పర్ మాణెమ్మ , వైస్ సర్పంచ్ ఎల్లయ్య , మల్లికార్జున్ రాజు తదితరులు పాల్గోన్నారు. తొట్టంబేడు మండలం రామచంద్రాపురం గ్రామంలో పల్స్ పోలియో కార్యక్రమం నిర్వహించారు, 5 సంవత్సరాలు లోపు పిల్లలకి పోలియో డ్రాప్స్ వేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో రామచంద్రపురం అంగనవాడి టీచర్ సురేఖ ఆశా వర్కర్ ఏఎన్ఎం తదితరులు పాల్గొన్నారు.